RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 172 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శుక్రవారం 21, అక్టోబర్ 2022



తిరుమలలో ఉద్యానవనాలకు పూర్వ వైభవం 5లో



గడపగడపకూ టిఆర్ఎస్ ప్రచారం 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## బ్రిటన్ ప్రధాని
# లిజ్ రాజీనామా

- బ్రిటన్‌లో మళ్లీ మొదటికొచ్చిన రాజకీయం
- ఆర్థిక సంక్షోభం పరిష్కారంలో ప్రధాని విఫలం
- హామీలను నెరవేర్చలేక పోయానంటూ ప్రధాని లిజ్ రాజీనామా
- కేవలం 45 రోజులకే చేతులెత్తేసిన లిజ్



లండన్,అక్టోబర్20(ఆర్ఎన్ఎ): బ్రిటన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేవ సంక్షోభం మళ్లీ మొదటికి వచ్చింది. ప్రధానమంత్రి లిజ్ ట్రస్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై ఆమె గురువారం సాయంత్రం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పదవి చేపట్టిన 45 రోజులకే లిజ్ ట్రస్ వైదొలుగుతున్నట్లు ప్రకటించడం బ్రిటన్ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. నేను దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి ఉన్నట్లు కనిపించలేదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను. కన్జర్వేటివ్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలుగుతున్నాను అని లిజ్ ట్రస్ ప్రకటించారు. కాగా, సెప్టెంబరు తొలివారంలోనే ఆమె బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలను స్వీకరించారు. ఈనేపథ్యంలో కొత్త ప్రధానమంత్రిని ఎన్నుకునే ప్రక్రియ వచ్చే వారంలో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇకపోతే బ్రిటన్‌లో ఆర్థిక సంక్షోభంతో అక్కడి ప్రజలు పస్తులు ఉంటున్నట్లు ఓ అధ్యయనం తెలిపింది. కన్జర్వేటివ్ పార్టీకి చెందిన లిజ్ ట్రస్ ప్రధాని అయిన తర్వాత అక్కడ విద్యుత్ ధరలను మిగతా... 2లో

## వాతావరణ సంక్షోభం నివారణకు..
# మిషన్ లైఫ్

- గుజరాత్ కేవడియాలో ప్రారంభించిన మోడీ
- ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ గుటేరస్ హాజరు

అహ్మదాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు): వాతావరణ మార్పుల సమస్య ప్రపంచం అంతటా ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మన హిమానీ నదులు కరిగిపోతున్నాయని, నదులు ఎండిపోతున్నాయని ఆయన చెప్పారు. గుజరాత్ కెవడియాలో ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ అంటోనియా గుటేరస్ తో కలిసి మిషన్ లైఫ్ ప్రోగ్రాంను మోడీ ప్రారంభించారు. అనంతరం మోడీ ప్రసంగించారు. వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో మిషన్ లైఫ్ సహాయం చేస్తుందని చెప్పారు. ప్రజలు కూడా జీవన శైలిని మార్చుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రధాని సూచించారు. ప్రపంచంలోని 80 శాతం కాలుష్యం జీ 20 దేశాల్లో ఉందని ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ అంటోనియా గుటేరస్ తెలిపారు. మిగతా... 2లో






# ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి రాజగోపాల్

- ప్రచారంలో ఓటర్లను కలిసిన బండి సంజయ్

మునుగోడు,అక్టోబర్20(ప్రజామంటలు): ప్రజలను ఆదుకునే వ్యక్తి కావాలా లేక ముంచేటోడు కావాలా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామితో కలిసి బండి సంజయ్ మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలంలోని ఎస్ లింగోటంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చే వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని చెప్పారు. ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకునే నైజం రాజగోపాల్ రెడ్డి సొంతమని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో టీఆర్ఎస్ నేతల్లో భయం మొదలైందని, అందుకే టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు మునుగోడులో మకాం వేశారని విమర్శించారు. కేసీఆర్ అవినీతి పాలనను బీజేపీ అంత మొందిస్తుందని మునుగోడు ఉప ఎన్నిక మిగతా... 2లో

## మునుగోడు రిటర్నింగ్ అధికారిపై
# సీఈసీ వేటు




- గుర్తుల కేటాయింపులో గందరగోళంపై ఫిర్యాదులు
- మిర్యాలగూడ ఆర్డీవోకు మునుగోడు ఆర్వోగా బాధ్యతలు
- ఉప ఎన్నికతో భారీగా మోహరించిన భద్రతా బలగాలు

హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు): మునుగోడు రిటర్నింగ్ అధికారి జగన్నాథరావుపై సీఈసీ వేటు వేసింది. మిర్యాలగూడ ఆర్డీవో రోహిత్‌సింగ్‌కు మునుగోడు ఆర్వోగా బాధ్యతలు అప్పగిస్తూ .ఎన్నికల కమిషన్ గుర్తుల కేటాయింపు అవకతవకలపై ఆర్వో జగన్నాథరావుపై వేటు వేశారు. నిర్ణయాన్ని ఎందుకు మార్చుకోవాల్సి వచ్చిందో.. ఆర్వో వివరణ తీసుకొని నివేదిక పంపాలని సీఈవోకు ఆదేశాలిచ్చింది. మునుగోడు ఉప ఎన్నికలో స్వతంత్రులకు గుర్తుల కేటాయింపులో గందరగోళంపై ఫిర్యాదులు రావడంతో ఎన్నికల కమిషన్ స్పందించింది. రోడ్డు రోలర్ గుర్తును మొదట పొందిన అభ్యర్థికి తిరిగి కేటాయించాలని బుధవారం మౌఖికంగా ఆదేశించినట్లు తెలిసింది. చంచల్‌గూడలో బ్యాలెట్

## ఓటమి భయంతోనే బిజెపి అడ్డదారులు

- రిటర్నింగ్ అధికారి బదిలీ ఆక్షేపణీయం
- బిజెపి తీరుపై మండిపడ్డ మంత్రి కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు): మునుగోడులో బీజేపీకి ఓటమి తప్పదని, అందుకే ఆ పార్టీ అడ్డదారులు తొక్కుతుందని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు రిటర్నింగ్ ఆఫీసర్ బదిలీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని కేటీఆర్ పేర్కొన్నారు.



## అండమాన్ సముద్రతీరంలో ఉపరితల ఆవర్తనం

- అల్పపీడనం ఏర్పడుతుందన్న వాతావారణ శాఖ
- పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు): అండమాన్ సముద్ర తీరంలో ఉపరితల ఆవర్తనం బలపడుతోంది. దీనిప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తలు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరికొన్ని గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడనుందని, ఈ నెల 22వ తేదీ నాటికి అది మరింతగా బలపడి వాయుగుండంగా మారుతుందని వెల్లడించింది. ఆ తర్వాత తుపానుగా బలపడేందుకు అవకాశాలు ఉన్నాయని అంచనా వేసింది. దీంతో నల్లగొండ, నాగర్‌కర్నూలు, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్ మిగతా... 2లో

## ఢిల్లీలో బాణాసంచా నిషేధం

- అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరణ


న్యూఢిల్లీ,అక్టోబర్20(ప్రజామంటలు): దేశ రాజధాని ఢిల్లీలో బాణాసంచా నిషేధంపై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలన్న డిమాండ్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఈ సమయంలో ప్రజలను స్వచ్ఛమైన గాలిని పీల్చుకోనివ్వండి. వారి డబ్బును స్వీట్ల కోసం ఖర్చు పెట్టనివ్వండి' అని వ్యాఖ్యానించింది. మిగతా... 2లో




## గ్రూప్ ప్రిలిమ్స్‌లో అవకతవకలు అబద్ధం

హైదరాబాద్ కలెక్టర్ అమేయ్ కుమార్

హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు): ఈ నెల 16న నిర్వహించినగ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న ఆరోపణలను హైదరాబాద్ కలెక్టర్ అమేయ్ కుమార్ కొట్టిపారేశారు. ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. నగరంలోని మూడు సెంటర్లలో ఇన్విజిలేటర్ల తప్పిదం వల్ల గ్రూప్1పరీక్షను ఆలస్యంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సికింద్రాబాద్ మారేడ్ పల్లి లోని సెయింట్ ఫ్రాన్సిస్ డీ సేల్స్ (ఎస్ఎఫ్ఎస్) హైస్కూల్



లో మూడు రూముల్లో మొత్తం 47 మంది అభ్యర్థులకు ఇంగ్లీష్/తెలుగు ప్రశ్నాపత్రానికి బదులు ఇంగ్లీష్/నాన్ తెలుగు మిగతా... 2లో


## మునుగోడు ఎన్నిక ముందు
# బిజెపికి షాక్

- ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ రాజీనామా
- బిజెపి నీతులు తప్ప ఆచరణలో శూన్యమని విమర్శ

హైదరాబాద్,అక్టోబర్20: ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. ప్రతి ఒక్కరు డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో మాటలు చెప్పడమే తప్ప తెలంగాణ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీజేపీలో చేరినప్పటి నుంచి అవమానాలు ఎదుర్కొ న్నానని పేర్కొన్నారు. మిగతా... 2లో



## ప్రజానాడి







## నడ్డాకు సమాధి కట్టడంపై
# ఆగ్రహం

- టిఆర్ఎస్ తీరును తప్పపట్టిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్20: టీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండి పడ్డారు. చౌటుప్పల్ మిగతా... 2లో

# ప్రైవేట్ చేతుల్లోకి
## జీహెచ్‌ఎంసీలో అన్ని పనులు

- పాలకమండలి తీరుపై విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్20: గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ జీహెచ్‌ఎంసీలో అన్ని పనులు ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తున్నాయి. ఇప్పటికే చెత్త సేకరణ, డంపింగ్ యార్డులకు తరలించడం పనులతో పాటు రోడ్ల నిర్మాణం.. వాటి నిర్వహణ.. రోడ్ల క్లీనింగ్ ఇలా అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేస్తున్నారు. పేరుకే బల్దియా ప్రభుత్వ కార్పొరేషన్... కానీ ఇందులో పనులు చేసేవారంతా ప్రైవేట్ వారే. తాజాగా మరికొన్ని స్వీపింగ్ మెషిన్లు ప్రైవేట్‌కు అప్పగించే యోచనలో ఉంది బల్దియా. మిగతా... 2లో






## 24న.. దీపావళి

- సెలవును 24కు మార్చిన ప్రభుత్వం
- 25న గ్రహణం కారణంగా 24ననే పండుగా నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్20: దీపావళి పండుగపై ప్రజల్లో నెలకొన్న అయోమయానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఈనెల 24న దీపావళి సెలవు ప్రకటిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన 25వ తేదీకి బదులు సెలవును 24కు మార్పు చేసింది. అలాగే మిగతా... 2లో

# 24న.. దీపావళి

(మొదటి పేజీ తరువాయి)

పండగ కూడా 24ననే జరుపుకోవాలని స్పష్టత ఇచ్చింది. దీంతో సెలవు 25న ఉంటుందా లేక 24న ఉంటుందా అన్న అయోమయానికి తెరపడింది. ఈ ఏడాది క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 25న దీపావళి వస్తుంది. కానీ ఆ రోజు సాయంత్రం 5.11 గంటల నుంచి 6.27 గంటల వరకు సూర్యగ్రహణం ఏర్పడుతుందని పండితులు చెబుతున్నారు. ఆ రోజు అమావాస్య వెళ్లిపోయి పాడ్యమి వస్తుందని, అమావాస్య ఘడియలు వెళ్లిపోతాయి అందుకే పండుగ జరుపుకోవడం సరికాదని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. 24న రాతంత్రా అమావాస్య గడియలు ఉంటాయి అందుకే ఆ రోజే పండుగ జరుపుకోవడం ఉత్తమమని పండితులు చెబుతున్నారు. 24న ఉదయం చతుర్దశి ఉంటుందని, రాతంత్రా అమావాస్య కొనసాగుతుందని చెబుతున్నారు. 24న లక్ష్మీదేవికి పూజ చేసి రాత్రి టపాసులు పేల్చి పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు. క్యాలెండర్ ప్రకారం 25న పండుగ ఉండటం, పండితులు 24న జరుపుకోవాలని సూచిస్తుండటంతో.. దీపావళి పండుగ తేదీలపై నెలకొన్న అయోమయంపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 24న దీపావళి పండుగ సెలవు ప్రకటించింది.

### నడ్డాకు సమాధి కట్టడంపై
# ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

మండలం దండుమల్కాపురం గ్రామంలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు సమాధి నిర్మించడంపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బతికి ఉన్న వాళ్లకు సమాధి కట్టడం టీఆర్ఎస్ సంస్కృతా...? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులకు కనీసం ఇంగిత జ్ఞానం కూడా లేదన్నారు. ఇలాంటి చిల్లర వేషాలు వేయడం నీచమైన చర్య అని మండిపడ్డారు. జేపీ నడ్డాకు సమాధి నిర్మించిన వారికి కనీసం సభ్యత, సంస్కారం లేదా..? ప్రశ్నించారు. టీఆర్ఎస్ నేతలకు నైతిక విలువల్లేవన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతోనే టీఆర్ఎస్ ఇలా ప్రవర్తిస్తోందన్నారు. టీఆర్ఎస్ పార్టీతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. టీఆర్ఎస్ వాళ్లు ఎన్ని చేసినా సహనంతో ఉంటున్నామని, తమ సహనాన్ని అసమర్ధతగా చూడొద్దన్నారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో బాణాసంచా నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీ వరకు ఢిల్లీలో పటాకుల వినియోగం, విక్రయాలపై కాలుష్య నియంత్రణ కమిటీ నిషేధించింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కేసు ఇప్పటికే సుప్రీంకోర్టులో ఉందంటూ విచారణ జరిపేందుకు నిరాకరించింది. దీంతో బాణాసంచా విక్రేతలు అత్యవసరంగా విచారణ జరుపాలని కోరారు. కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు అత్యవసర విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీలో పటాకుల ఉత్పత్తి, నిల్వ, అమ్మకాలపై నిషేధం విధిస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. పటాకులు విక్రయాలు చేపడితే రూ.5వేల జరిమానా, మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నట్లు హెచ్చరించారు. అలాగే పటాకులు కొనుగోలు చేస్తే రూ.200 జరిమానాతో పాటు ఆరునెలల వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో చలితీవ్రత పెరుగుతుండడంతో ప్రభుత్వం పటాకులపై బ్యాన్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నది.

# గ్రూప్ ప్రిలిమ్స్‌లో అవకతవకలు అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

లాంగ్వేజ్ ప్రశ్నాపత్రం ఇచ్చారని తెలిపారు. దీంతో అభ్యర్థులు అయోమయానికి గురయ్యారని, అయితే వెంటనే అప్రమత్తమైన సిబ్బంది వారికి ఇంగ్లీష్/తెలుగు ప్రశ్నాపత్రాలు, కొత్త ఓఎంఆర్ షీట్లను ఇచ్చారని స్పష్టం చేశారు. అయితే కొత్త ఓఎంఆర్ షీట్లలో రాస్తే తమ ప్రశ్నాపత్రాలను టీఎస్పీఎస్ మూల్యాంకనం చేయదనే అనుమానంతో అభ్యర్థులు నిరసనకు దిగారని, అయితే కలెక్టర్ తో పాటు టీఎస్ పీఎస్ అధికారులు వాళ్లకు సర్ది చెప్పడంతో మధ్యాహ్నం ఒంటి గంటకు వాళ్లు తిరిగి తమ పరీక్షను కొనసాగించారని తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు వాళ్ల నుంచి ఓఎంఆర్ షీట్లను తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆబిడ్స్ లోని మరో రెండు సెంటర్లలో కూడా గ్రూప్1పరీక్షను అధికారులు ఆలస్యంగా నిర్వహించారు. అబిడ్స్ లోని స్టాన్లీ ఇంజినీరింగ్ కాలేజీ సెంటర్ లో కూడా ఇంగ్లీష్/తెలుగు ప్రశ్నా పత్రానికి బదులు ఇంగ్లీష్/నాన్ తెలుగు లాంగ్వేజ్ ఇవ్వడం కొంత ఆలస్యం అయ్యింది. దీంతో ఇద్దరికి 15 నిమిషాలు, ఐదుగురికి 30 నిమిషాల అదనపు సమయాన్ని ఇచ్చినట్లు అధికారులు చెప్పారు. అలాగే అబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో 15 మందికి 7 నిమిషాల అదనపు సమయాన్ని పరీక్ష కోసం ఇచ్చినట్లు స్పష్టం చేశారు. అభ్యర్థులు కోల్పోయిన సమయాన్ని వారికి కేటాయించామని, అంతే తప్ప గ్రూప్ 1 పరీక్షలో ఎలాంటి తప్పులు జరగలేదని కలెక్టర్ తేల్చి చెప్పారు. ఆలస్యానికి కారణమైన ఇన్విజిలేటర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అమోయ్ కుమార్ స్పష్టం చెప్పారు.

# ఓటమి భయంతోనే బిజెపి అడ్డదారులు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాజ్యాంగ వ్యవస్థలను ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందో తెలిపేందుకు ఇది ఒక మరో తార్కణమని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దం పట్టే విధంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పైన భారతీయ జనతా పార్టీ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుందని ధ్వజమెత్తారు. 2011లోనే సస్పెండ్ చేసిన రొడ్డు రోలర్ గుర్తును తిరిగి పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేయడమే అని పేర్కొన్నారు. గతంలో తమ అభ్యర్థన మేరకు రోడ్డు రోలర్ గుర్తును తొలగించి, మరోసారి తిరిగి ఈ ఎన్నికల్లో రోడ్డు రోలర్‌ను తేవడం ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధం అని చెప్పారు. తమ పార్టీ కారు గుర్తును పోలిన గుర్తులతో అయోమయానికి గురిచేసి దొడ్డిదారిన ఓట్లు పొందే కుటిల ప్రయత్నాన్ని బీజేపీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ జరగాలన్న రాజ్యాంగ స్ఫూర్తికి ఇది విఘాతం కలిగిస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగబద్ధ సంస్థలను తన స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. నిబంధనల మేరకు పని చేసిన రిటర్నింగ్ అఫీసర్ బదిలీపైన ఎలక్షన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ జాతీయ నాయకత్వంలో కేంద్ర ఎన్నికల కమిషన్ పని చేస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ చేతుల్లోకి జీహెచ్ఎంసీలో అన్ని పనులు

(మొదటి పేజీ తరువాయి)

గ్రేటర్ మహానగర పాలక సంస్థ పాలకమండలి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదదెలు చెల్లించ డానికే బల్దియా ప్రాధాన్యం ఇస్తోందనే ఆరోపణలున్నాయి. సొంత వనరులను పక్కన పెట్టి ప్రైవేట్ సంస్థల సేవల కోసం అధికారులు పరితపిస్తున్నారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా నిర్వహణ, ఇతర బాధ్యతల నుంచి బల్దియాను తప్పించేందుకు యంత్రాంగం ఆసక్తి చూపుతోంది. ఇప్పటికే చెత్త తరలింపు, నిల్వ, నిర్వహణ, సెకండరీ కలెక్షన్ ఇలా బాధ్యతలన్నీ బల్దియా పెద్దలు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించారు. ప్రధాన రహదారుల స్వీపింగ్ కూడా అద్దె యంత్రాలతోనే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు వినియోగంలో ఉన్న సంస్థకు చెందిన వాహనాలను తొలగించి.. మరిన్ని అదదె యంత్రాలు తీసుకోవాలని ఇటీవల నిర్ణయించారు. ఇందుకు సంబంధించి టెండర్ ప్రక్రియ కోసం కసరత్తు మొదలైనట్లు తెలుస్తోంది. అంతా నిబంధనల ప్రకారమే జరుగుతోందని చెప్తున్నా... కొందరు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో కావాల్సిన ఏజెన్సీలనే ఎంపిక చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. గ్రేటర్ పరిధిలోని ప్రధాన రహదారులను రాత్రిపూట యంత్రాలతో స్వీపింగ్ చేస్తుంటారు. జీహెచ్ఎంసీకి సంబంధించి 5 పెద్ద స్వీపింగ్ యంత్రాలు, 12 చిన్న మిషన్లు ఉన్నాయి. మరో 18 యంత్రాలు అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయి. మూడేళ్ల కాల వ్యవధిలో యేడాదిన్నర క్రితం ఈ వాహనాల అద్దె ఒప్పందం చేసుకున్నారు. ఇందుకు ఏటా 35 కోట్లు ఖర్చువుతోంది. కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించిన 820 కిలోమీటర్ల రోడ్లపై స్వీపింగ్ బాధ్యతలు ఆయా సంస్థలకే అప్పగించారు. సదరు ఏజెన్సీలే యంత్రాలను ఏర్పాటు చేసి స్వీపింగ్ చేస్తున్నాయి. కాలనీలు, బస్తీల్లోని రోడ్లను కార్మికులు ఊడుస్తుండగా.. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ప్రధాన రహదారులపై యంత్రాలతో స్వీపింగ్ చేస్తున్నారు. రాత్రి పూట కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారనే కారణంతో మిషన్ల వినియోగం మొదలు పెట్టారు.

### వాతావరణ సంక్షోభం నివారణకు..
# మిషన్ లైఫ్

(మొదటి పేజీ తరువాయి)



అందుకే జీ 20 దేశాలు పర్యావరణాన్ని కాపాడడానికి కృషి చేయాలని సూచించారు. వ్యక్తులు, సంఘాలు కూడా పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని గుటేరస్ చెప్పారు. కకాగా, సుస్థిర అభివృద్ధి దిశగా ప్రజల సమిష్ఠి వైఖరిని మార్చడానికి త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయడమే మిషన్ లైఫ్ లక్ష్యం. సులువుగా, సమర్థవం తంగా ఉండే పర్యావరణ హితకరమైన పనులు చేసేవిధంగా ప్రజలను ప్రోత్సహించడం, ఈ పనులను ప్రజలు తమ దైనందిన జీవితంలో ఆచరించే విధంగా ప్రేరేపించడం, మారుతున్న డిమాండ్‌కు తగినట్లుగా వేగంగా స్పందించేవిధంగా పరిశ్రమలు, మార్కెట్లను ప్రోత్సహించడం, సుస్థిర వినియోగానికి, ఉత్పత్తికి మద్దతునిచ్చే విధానాలను రూపొందించాలని ప్రభుత్వాలను, పరిశ్రమలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యాలు. ఇక అంతకు ముందు దేశంలోనే మొట్టమొదటి సోలార్ పవర్డ్ గ్రామాన్ని, మొధేరాలోని సూర్య దేవాలయాన్ని గుటేరస్ సందర్శించారు. ఇదిలావుంటే వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు 'మిషన్ లైఫ్'ను ప్రారంభించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫ్రాన్స్, యూకే, మల్దావులుతో సహా పలువురు ప్రపంచ నేతలు అభినందనలు తెలిపారు. తామంతా బాసటగా నిలుస్తామని తెలిపారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్ ఒక వీడియో సందేశంలో డియర్ నరేంద్ర.. వచ్చే ఏడాది జి20 అధ్యక్ష స్థానంలోకి వస్తున్న ఇండియాతో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నాం అని అన్నారు. కెవాడియాలో మిషన్ లైఫ్ ప్రారంభించిన ప్రత్యేక సందర్భంలో తాను అందరితో కలిసి ఉన్నట్టుగా భావిస్తున్నానని, ప్రపంచ దేశాల్లో జియాపొలిటికల్ టెన్షన్లు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పరస్పర సహకారం అవసరమని మెక్రాన్ అన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ నుంచి జి20 గ్రూప్ అధ్యక్ష పగ్గాలను ఏడాది పాటు ఇండియా చేపట్టనుంది. మిషన్ లైఫ్ ప్రారంభించిన మోదీకి బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ కూడా ఒక వీడియో సందేశంలో అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యదేశాలుగా ఎనర్జీ ఇండిపెండెన్స్, ప్రొటెక్ట్ ఎకానమీస్‌కు సాధించేందుకు కలిసికట్టుగా మనం పనిచేయాలని, కీలకమైన లకైమేట్ ఇన్‌ఫ్రా డవలప్ కోసం ఇండియా వంటి భాగస్వాములతో కలిసి పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. మిషన్ లైఫ్ ప్రారంభించిన భారత నాయకత్వాన్ని అభినందిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు మాల్దీవులు అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సొలిస్ సైతం ప్రధాని మోదీ మిషన్ లైఫ్‌కు అభినందనలు తెలిపారు. వాతావరణ సంక్షోభం ప్రపంచ దేశాల్లో తీవ్రమవుతున్న కీలక దశలో మిషన్ లైఫ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఎస్టోనియా ప్రధానమంత్రి కాజ కల్లాస్ తన సందేశంలో ప్రధాని మోదీని అభినందిస్తూ, వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అంతా సమష్టిగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వరల్డ్ క్లీనింగ్ డేలో ఇండియా ఎంతో చురుకుగా పాల్గొందని, గత ఏడాది 1.2 మిలియన్ల ప్రజలు అందులో పాల్గొనడం ఎంతో ఆకట్టుకుందని అన్నారు. జార్జియా ప్రధాని ఇరాక్లి గారిబస్‌విలి సైతం మోదీ ప్రారంభించిన మిషన్ లైఫ్‌ను స్వాగతించారు.

# బ్రిటన్ ప్రధాని లిజ్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఫ్రీజ్ చేయడంతో రానున్న కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఆహార ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజలు భోజనాన్ని మానుకుంటున్నారని విజ్ కన్స్యూమర్ గ్రూప్ తెలిపింది. సుమారు 3వేల మందిపై సర్వే చేపట్టినట్లు పేర్కొంది. సెప్టెంబర్ నెలలో బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం 10 శాతాని కన్నా ఎక్కువ అయింది. దీంతో ఆహారధరలు తీవ్రంగా పెరిగాయి. సంక్షోభం ముందుతో పోలిస్తే ప్రజలు ఆరోగ్యకరమైన భోజనానికి తక్కువ ఖర్చు పెడుతున్నారని, 80 శాతం మంది ప్రజలు ఆర్థికంగా కష్టపడుతున్నారని పేర్కొంది. లిజ్ ప్రభుత్వం ఈ వారం ఇంధన ధరలను ఫ్రీజ్ చేయడంతో మిలియన్ల మంది ప్రజలు కనీసం తమ ఇళ్లలో వేడిని ఏర్పాటు చేసుకోలేకపోతున్నారని సర్వే వెల్లడించింది. ఏప్రిల్‌లో సార్వత్రిక ఇంధన మద్దతును నిలిపివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. దేశవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఇంధన పేదరికంలోకి నెట్టబడే ప్రమాదం ఉందని విజ్ పాలసీ, న్యాయ అధిపతి రోసియో హెచ్చరించారు. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో బ్రిటన్‌తో పాటు చాలా యూరోపియన్ దేశాలు ఆర్థికంగా కుదేలు అవుతున్నాయి. చాలా యూరోపియన్ దేశాల్లో తీవ్ర ఇంధన సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది. వచ్చే శీతాకాలంలో చల్లని వాతావరణం నుండి యూరప్ వాసులు ఎలా బయటపడతారో చూడాలని పేర్కొన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభం ముంగిట ఉన్న బ్రిటన్ వృద్ధి రేటు కూడా క్షీణిస్తుందని ఐఎంఎఫ్ ప్రిడిక్షన్స్ చెబుతున్నాయి. 2023లో బ్రిటన్ వృద్ధి రేటు 5 కన్నా దిగువనే ఉంటుందని వెల్లడించింది. మరోవైపు ఇటీవల లిజ్ ట్రస్ ప్రభుత్వం తీసుకువచ్చిని బ్జడెట్ వివాదానికి కారణం అయింది. పన్నుల కోత వ్యవహారం తీవ్ర దుమారాన్ని రేపింది. ఇప్పటికే బ్రిటన్ హోం మంత్రి సౌల్లా బ్రేవర్‌మాన్ బుధవారం తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# నిజామాబాద్ ఆస్పత్రి అద్భుత ఘనత

### 24 గంటల్లో పది మోకాలు మార్పిడి చికిత్సలు
### అభినందించిన మంత్రి హరీష్ రావు

**నిజామాబాద్,అక్టోబర్20((ప్రజామంటలు):** నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అరుదైన మైలురాయి అందుకుంది. 24 గంటల్లోనే 10 మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు చేసి రికార్డు సృష్టించింది. దాదాపు రూ. 4 లక్షల వరకు ఖర్చు అయ్యే శస్త్ర చికిత్సలను పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేసినట్లు ఆస్పత్రి వైద్య బృందం తెలిపింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 19వ తేదీ నుంచి 20వ తేదీ మధ్యలో(సరిగ్గా 24 గంటలు) 10 మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతం చేశామని తెలిపారు. ఇది ఒక అరుదైన ఘనతగా భావిస్తున్నామని చెప్పారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు జరగలేదు. గత మూడు నెలల నుంచి ఈ సర్జరీలు చేయడం ప్రారంభించాం. మే నెలలో ఆరు సర్జరీలతో ప్రారంభించామని తెలిపారు. అలా ఇవాళ 24 గంటల్లో పది సర్జరీలను విజయవంతంగా చేశామంటే మా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని డాక్టర్ ప్రతిమారాజ్ పేర్కొన్నారు. కే రోజు రికార్డు స్థాయిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను దిగ్విజయంగా పూర్తి చేసిన నిజామాబాద్ జిల్లా ఆస్పత్రి వైద్య బృందాన్ని రాష్ట్ర




వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఘనత సాధించడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### మునుగోడు ఎన్నిక ముందు
# బిజెపికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ బీసీల మనోభావాలకు విలువ లేకుండా చేసిందన్నారు. బీజేపీ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చేస్తున్న తీవ్ర అన్యాయాన్ని, వివక్షను చూశాక ఆ పార్టీలో కొనసాగడంలో ఏమాత్రం అర్థం లేదని భావిస్తూ, భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉంటామంటు భారతీయ జనతా పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి ఆ పార్టీలో చేరడం జరిగింది. అయితే మాజీ ఎమ్మెల్యేగా, సీనియర్ నాయకునిగా రాజకీయాల్లో దాదాపు రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న నాకు ఆ పార్టీలో చేరిన నాటి నుంచి అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయి. పార్టీలో నాలాంటి బీసీ నాయకులను పట్టించుకునే వారే లేరు. కేంద్రం నుంచి వచ్చిన ప్రధానమంత్రి నుంచి మొదలుకొని కేంద్ర మంత్రుల దాకా ప్రతి ఒక్కరు డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట మాటలు చెప్పడమే కానీ ఇప్పటిదాకా ఒక్క పైసా అదనపు సహాయాన్ని తెలంగాణకు చేయకపోవడం, ఇక్కడ సర్కారు ఉంటేనే నిధులిస్తాము, అప్పటిదాకా తెలంగాణ ఇబ్బందులను పట్టించుకోమనట్లు కేంద్రం వ్యవహరిస్తున్న తీరు వారు, బిజెపి చెబుతున్న డబుల్ ఇంజన్ సర్కారు మాడల్ లోని డొల్లతనానికి అర్థం పడుతున్నది. గత రెండున్నర దశాబ్దాల తన రాజకీయ ప్రస్థానంలో బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం కృషి చేశాను. భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత అనేక పర్యాయాలు కేంద్రంలో బలహీన వర్గాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చిన ప్రతిసారి ఎంతో ఆశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశించాను. కానీ ప్రతిసారి నిరాశను ఎదురైంది. దీంతోపాటు నేతన్నల సమాజం భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టేలా, వారికున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడంతోపాటు, దేశం చరిత్రలో చేనేతపైన తొలిసారి పన్ను వేసిన కేంద్ర నిర్ణయం వెనక్కి తీసుకోవాలని చేసిన విజ&ఞప్తిని కేంద్రం పెడచెవిన పెట్టి, జియస్టిని భారీగా పెంచే కుట్రలు చేయడం బాధను కలిగిస్తున్నది. ఈ నిర్ణయాలతో పూర్వ నల్లగొండలోని వేలాది నేతన్నల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా అద్భుతంగా నిర్మించిన యాదాద్రి దేవాలయానికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. మిషన్ భగీరథ కార్యక్రమానికి ఒక్క రూపాయి ఇవ్వలేదు. కోమటి రెడ్డి సోదరుల దుర్మార్గపు రాజకీయల నుంచి దూరంగా పోయేందుకే బిజెపిలో చేరాను. కానీ రాజగోపాల్ రెడ్డి తన కాంట్రాక్టుల కోసం పార్టీ మారి బిజెపిలోకి వచ్చారు. అయన వేల కోట్ల అర్థిక లాభం కోసం ఉపఎన్నిక తెచ్చి, బిజెపి పార్టీ బిసిల మనోభావాలకు విలువ లేకుండా చేసింది. రాజగోపాల్ రెడ్డి రాజకీయాలకు వ్యతిరేకంగా బిజెపి పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి రాజగోపాల్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పై వివేక్ విరుచుకుపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం స్కాంలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, ధరణి, లిక్కర్ స్కాంలలో టీఆర్ఎస్ ప్రభుత్వం మునిగి తేలుతోందని విమర్శించారు. ప్రతి పథకంలో అవినీతికి పాల్పడుతూ చంద్రశేఖర్ రావు కాస్త కమీషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కు ప్రజల సమస్యలతో పని లేదని, ఆయన ఎప్పుడూ ఫాంహౌజ్ లోనే ఉంటారని ఆరోపించారు.

### అండమాన్ సముద్రతీరంలో
# ఉపరితల ఆవర్తనం

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజిగిరి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ సహా జిల్లాలో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ లో కురుస్తున్న వర్షానికి రోడ్లపైకి వర్షపు నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మీర్‌పేట్, దిల్ సుఖ్ నగర్, కొత్తపేట, మలక్ పేట్ వర్షం పడింది. అంబర్ పేట్, నాంపల్లి, లక్డీకాపూల్ మోస్తరు వర్షం కురిసింది. మరోవైపు రాష్ట్రానికి వాతావరణశాఖ రెండు రోజుల రెయిన్ అలర్ట్ ఇచ్చింది. రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని వెల్లడించారు. 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణపై ప్రభావం కొద్దిగా ఉంటుందన్నారు. రుతుపవనాలు తిరోగమనం చెందుతున్నాయని తెలిపారు. తూర్పు నుంచి ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయని వెల్లడించారు. రాత్రి వేళ ఉష్ణోగ్రతల్లో మార్పు లేదని చెప్పారు. డిసెంబర్ రెండో వారం నుంచి కోల్డ్ వేవ్ కండీషన్ ఏర్పడుతుందన్నారు.

### మునుగోడు రిటర్నింగ్ అధికారిపై
# సీఈసీ వేటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రింటింగ్‌కు నల్లగొండ జిల్లా అధికారులు వెళ్లగా ఆ కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలని, రోడ్డు రోలర్ గుర్తును జతచేసి కొత్తగా ప్రింట్ చేయాలని ఆదేశించినట్లు సమాచారం. ఇదిలావుంటే మునుగోడు గుర్తులపై స్పష్టత లేక అభ్యర్థులు ఆందోళనలో పడ్డారు. రోడ్ రోలర్ గుర్తు కేటాయింపులో వివాదం చోటుచేసుకుంది. ఉపఎన్నికపై ఎన్నికల అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. మునుగోడు ఆర్ఓ నిర్ణయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక ఇచ్చారు. గుర్తులను ఫైనల్ చేయాలని ఇండిపెండెంట్ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు మునుగోడు నియోజవర్గం ఉపఎన్నిక నేపథ్యంలో కేంద్ర బలగాలు భారీగా మోహరించాయి. కీలక ప్రాంతాల్లో అడుగడుగున తనిఖీలు చేపట్టాయి. డబ్బు, మద్యం డంప్ కాకుండా పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, పంతంగి టోల్ ప్లాజా దగ్గర కేంద్ర బలగాలు వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో పెద్ద ఎత్తున డబ్బు, మద్యం పంపిణీ జరుగుతోందన్న నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. అలాగే మునుగోడు శివారు ప్రాంతాలతోపాటు యాదాద్రి, నల్గొండ జిల్లాలో 9 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధుల వాహనాలు కూడా కేంద్ర బలగాలు తనిఖీలు చేస్తున్నాయి.

### సాంకేతిక సమస్యతో
# నిలిచిన గూడ్సు

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** సాంకేతిక సమస్యలతో ఓ గూడ్స్ రైలు పట్టాలపై మధ్యలోనే నిలిచిపోయింది. దాంతో ఆ రూట్‌లో వెళ్లాల్సిన పలు రైళ్లు గంటపాటు ఆలస్యంగా నడిచాయి. బేగంపేట రైల్వే స్టేషన్ సమీపంలోని నేచర్ క్యూర్ ఆస్పత్రి వద్ద బుధవారం సాయంత్రం 4 గంటలకు గూడ్స్ రైలు ఆగిపోయింది. దాంతో నాంపల్లి నుంచి బేగంపేట మీదుగా వెళ్లాల్సిన ఒక ఎంఎంటీఎస్, హుబ్లీ ఎక్స్‌ప్రెస్, హంద్రీ ఎక్స్‌ప్రె?స రైళ్లు గంట పాటు ఆలస్యమయ్యాయి. ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ వద్ద సిగ్నల్ అందకపోవడంతో మరో రైలు నిలిచిపోయింది.

# యువతి ఆత్మహత్యకు కారణమైన నిందితుల అరెస్ట్

**ఆడపిల్లలను ఆకర్షించి వేధింపులకు గురి చేస్తే కఠినమైన చర్యలు**

**కథలాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన ఒక అవివాహిత యువతి ఆత్మహత్యకు కారణమైన నిందితులు అరెస్ట్. ప్రేమ




పేరుతో మోసపోయానని ఈనెల 12వ తారీఖున సదరు 22 సంవత్సరాల యువతీ ఆత్మహత్య చేసుకోగా అందుకు కారణమైన యువకుడు రుద్రంగి గ్రామానికి చెందిన బైరి జలంధర్ మరియు అందుకు ప్రోత్సహించిన మరొక వ్యక్తిని వేములవాడకు చెందిన బైరి రాజం లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ నిమిత్తమై తరలిస్తున్నట్టు కోరుట్ల సీ.ఐ. రాజశేఖర్ రాజు తెలిపారు. కాగా ప్రేమ పేరుతో వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ల ద్వారా ఆడపిల్లల ఆకర్షించి వారిని వేధింపులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆడపిల్లలు సైతం ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.



నేడు పురపాలక శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో సందర్భంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

### ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య

# 'బిజేపికి రాజీనామా'



**హైదారాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** బూడిద భిక్షమయ్యా గౌడ్ బిజేపి కి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితం ప్రాభించిన భిక్షమయ్య 2009 లో ఆలేరు నుండి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆతరువాత జరిగిన 2014,2018 ఎన్నికల్లో తెరాస అభ్యర్థి గొంగడి సునీత చేతిలో ఓడిపోయారు. 2019లో తెరసలో చేరిన భిక్షమయ్య, తరువాత బిజేపి లో చేరారు. ఇప్పుడు బిజేపి కి రాజీనామా అచేశారు. త్వరలోనే మళ్ళీ తెరసలో చేరవచ్చని ఊహాగానాలు వినపడుతున్నాయి.

### పట్టణ అభివృద్ధి పనులు

# పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** యావర్ రోడ్ యందు నూతనంగా నిర్మించిన డివైడర్ లలో మొక్కలు నటించాలని అలాగే పార్క్ యందు ఏర్పాటు చేసిన



వసతులను పరిశీలించారు. పార్క్ లో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు బాగు చెయ్యాలని అధికారులని ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ పరిశీలించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ.... పార్క్ ని గతం కంటే చాలా అభివృద్ధి చేసాం అని పట్టణ ప్రజలకి వాకింగ్ ట్రాక్ అందుబాటులోకి తీసుకొచ్చినం, అని అలాగే పార్క్ యందు కంపోస్టు పిట్ ఏర్పాటు చేయడం జరిగినది అని తెలిపారు. పట్టణ ప్రజలు పార్కును వినియోగించుకోవాలని, అలాగే పట్టణ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దాసరి ప్రవీణ్, ఈఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ అంజద్, వేణు తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు నియోజక వర్గ ఉప ఎన్నికల సందర్భంగా మర్రిగూడ మండలంలో ఇంటింటా కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి

# ధర్మపురిలో అమర వీరులకు సంస్కరణకు ఏర్పాట్లు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** విధి నిర్వ హణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 21న జరుపుకునే క్రమంలో శుక్రవారం ధర్మపురి క్షేత్రంలో కార్యక్రమ నిర్వహణకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైనారు. కరీంనగర్ పాత జిల్లాలోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజా సహకారంతో నిర్మించిన పోలీసు అమర వీరుల స్థూపాన్ని 2005 సంవత్సరంలో అక్టోబర్ 21వ తేదీన లాంఛనంగా ఆవిష్కరించారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో రాష్ట్రం లోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున సాయుధ ఆర్మ్ రిజర్వ్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని (ఎ. ఆర్ కానిస్టేబుల్ 1072) 1985, జూలై 23 న హతమార్చడం జరిగింది. 2004 సంవత్సరం నిర్వహించిన అమర వీరుల వారోత్సవాల సందర్భంగా, ప్రజా ప్రతినిధులు, నాయకులు చేసిన సూచనలను అనుసరించి, క్షేత్రంలో పోలీసు అమర వీరుల స్మృత్యర్థం స్థూపాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో, 2005లో అమరవీరుల సంస్కరణ దినమైన అక్టోబర్ 1వ తేదీన, అమర పోలీసుల స్థూపాన్ని ఆవిష్కరించేందుకు పోలీసు అధికారులు ఘనంగా ఏర్పాటు చేశారు.. ఈ ప్రాంతంలో హింసలో అసువులు బాసిన పోలీసులు నిరంతరం స్మరణకు వచ్చేలా సదరు నిర్మాణ కార్యక్రమాన్ని నాటి సర్కిల్ ఇన్స్పెక్టర్ దామెర నర్సయ్య, సబ్ ఇన్స్పెక్టర్ కట్ట హరిప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించగా, 2005లో సిఐ నల్ల మల్లారెడ్డి చొరవతో, ఎస్ఐ కోటేశ్వర్ సిబ్బంది నిర్మాణ పనులను పూర్తి గావించారు. నాటి సిఐ మల్లారెడ్డి స్థూపావిష్కరణ చేశారు. రాష్ట్రం లోనే ప్రప్రథమంగా తీవ్రవాదులచే ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున , బస్ స్టేషన్ సమీపాన, 1985 జూలై 23వ తేదీన పీపుల్స్ వార్ చే కాల్చి చంపబడిన సాయుధ కానిస్టేబుల్ చల్ల కోమల్ రెడ్డితో పాటు ధర్మపురి మండలంలోని నేరేళ్ళ మరియు సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి, పోతారం మధ్య రోడుపై 1993 అక్టోబర్ 12వ తేదీన పీపుల్స్ వార్ తీవ్రవాదులు పేల్చిన మందు పాతరలో మృతి చెందిన సారంగాపూర్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (శ్రీనివాస్ 1515), అదే స్టేషన్లో పని చేసిన శ్రీనివాస్



(పిసి 2290), జగి త్యాల టౌన్లో పనిచేసిన ప్రకాశ్ (పిసి 818) జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేసిన రాజయ్య (పిసి176) ల సంస్మరణార్థం వారి పేర్లు చెక్కిన, ఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఈఏడూ శుక్ర వారం ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మార్గదర్శకత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని అమర వీరుల స్తూపం వద్ద పోలీసులు సంస్మరణ దినాన్ని ఘనంగా జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ

- **జిల్లా పోలీస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా పోలీస్ ల అద్వర్యంలో స్థానిక విరుపాక్షి గార్డెన్లో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సింధు శర్మ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీఎస్పీ ప్రకాష్ వివిధ సర్కిళ్ల సి.ఐ. లు ఎస్.ఐ. మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు. సుమారు 150 యూనిట్ల బ్లడ్ ను రెడ్ క్రాస్ సొసైటీ వారు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. ప్రతీ ఒక్కరూ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా పోలీస్ ఫ్లాగ్ డే ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి రక్తదానం చేయాలని సూచించారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ



తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రకాష్ రవీంద్ర రెడ్డి సీ.ఐ. లు కిషోర్, కృష్ణ కుమార్, రమణమూర్తి, కోటేశ్వర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్ మరియు ఎస్.ఐ. లు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, యువత, పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓ ఆఫీస్ ఎదుట జిల్లా ఏఎన్ఎంలు నిరసన దీక్ష

- **నేషనల్ హెల్త్ మిషన్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి**
- **సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ ఆఫీస్ ఎదుట జిల్లా ఏఎన్ఎంలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించిందని ఎన్ హెచ్ ఎం , 2వ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, ఇతర ఏఎన్ఎంలందరినీ యదావిధిగా రెగ్యులర్ చేయాలని కోరుతున్నామని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో పనిభారం విపరీతంగా పెరిగింది. జిల్లాల్లో రోజు వారీ విధులు నిర్వహిస్తూనే నైట్ డ్యూటీలు కూడా చేస్తున్నారు. యూనిఫాం ఖచ్చితంగా ధరించాల్సి వుంది. కానీ యూనిఫాం అలవెన్స్ లేదని అన్నారు. మహిళా ఉద్యోగ వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు లేకపోవడంతో 3-4 మాసాలు వేతనాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 జులై 16న క్యాబినెట్ సమావేశంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిర్ణయించిందని గుర్తు చేశారు. జీవో నెం. 22 ద్వారా ఉన్నతాధికారులతో కమిటీ వేసింది. ఈ కమిటీ ద్వారా 2వ ఏఎన్ఎంలు కూడా రెగ్యులర్ అవుతారనే ఆశతో వున్నామని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. 2. ఎన్ హెచ్ ఎం ఏఎన్ఎం లందరినీ



రెగ్యులర్ చేయాలని, 11వ పి.ఆర్.సి. ప్రకారం కనీస వేతనం (బేసిక్) రూ.31,040/-లతో బాటు డి.ఏ., హెచ్.ఆర్.ఏ, ఇతర అలవెన్సులు ఇవ్వాలని, పెండింగ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎన్ఎంలు, సిఐటీయు జిల్లా కార్యదర్శి తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

# కళాకారునికి 'పాటతో కళాంజలి' ఘటించిన కళాకారులు

**చిగురుమామిడి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో ఇటీవల పరమపదించిన శంకరి అశోక్ గారి ఆత్మ శాంతి చేకూరాలని చిగురుమామిడి మండల రేకొండ, చిగురుమామిడి, ఇందుర్తి, ఓగులాపూర్, లంబాడిపల్లి, సీతారాంపూర్ ,గాగిరెడ్డిపల్లి, సుందరగిరి తదితర గ్రామాల కళాకారులచే పెద్ద ఎత్తున భజన కార్యక్రమం చేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని తమ వంతు చిరు సహాయంగా మండలంలోని వివిధ గ్రామ కళాకారులు అందరు కలిసి 35000 వేల రూపాయల నగదును అందించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు మండల బాధ్యులు గట్టు మొగిలి, రాదారపు సంపత్, మూసపూరి సంపత్, మల్లం బాలయ్య, కుతాడి కొమరయ్య మోర వెంకటముల్లు, గందే రాములు మొగిలి బొందయ్య, అన్నడి మల్లికార్జున్ రెడ్డి జవ్వాజీ రాములు ఓబులాపూర్ అధ్యక్షుడు అంజయ్య మండల కళాకారులు కొమురయ్య, రవీందర్, శ్రీహరి, శ్రీనివాస్, మల్లయ్య, రాములు, రమేష్, సంపత్ రెడ్డి, కుమార్ రెడ్డి, రాజయ్య, పరుశురాముడు, లక్ష్మణ్, రాజు, సంపత్, చంద్రయ్య, సత్తయ్య,శంకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. చెప్పిందే తడవుగా పేద కళాకారుని కుటుంబానికి అండగా ఉండి మనోధైర్యాన్నివ్వడానికై వచ్చిన మండలంలోని అన్ని గ్రామాల



కళాకారులకు చిగురుమామిడి రంగస్థల కళాకారుల కమిటీ తరపున రాజకుమార్ కృతజ్ఞతలు తెలియపరిచాడు.



తెలంగాణ స్టేట్ మెట్ పల్లి ఐఎంఏ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డా. గంగసాగర్ ని సెక్రటరీగా ఎన్నికైన అన్నమయ్య హాస్పిటల్ డా. వెంకట్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న ఆర్ఎంపీ లు శ్యామ్, సురేష్, వినోద్, కిషోర్, రాకేష్, రాజు

# సిజినల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిల్పూర్ సెప్టెంబర్ 20 (ప్రజామంటలు):** జాతీయ బోదకాలు నివారణ - జనగామ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలో బోదకాలు వ్యాధి నివారణకు కోరకు జిల్లా లోని ప్రజలు అందరి చేత



సామూహిక డి.ఐ.సి మరియు ఆల్బెండజోల్ మాత్రలు మింగించు కార్యక్రమంలో హాజరైన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ మరియు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ....బోదకాలు వ్యాధి నివారణకు ప్రజలు అందరూ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిత బాలరాజు, నాయకులు రంగు రవి, వైద్య అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర నాయకులు, పాల్గొన్నారు.

### 'విలేకరి' అనే నెపంతో

# అమాయకులను బెదిరిస్తున్న వైనం

**కోహెడ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మండలంలోని సాయి సెలక్షన్స్ బట్టల వ్యాపారి వడ్డేపల్లి హనుమంత్ అనే వ్యక్తి వ్యవసాయ బావి తవ్వించడం కోసం ఉప్పుల బక్కయ్యతో 5 లక్షల 65 వేల రూ.లు.



ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో బక్కయ్యకు నాలుగు లక్షల 30 వేల రూపాయలు ఇచ్చాడు. మిగతా మొత్తం బావి పూర్తయిన తర్వాత ఇస్తానని హామీ ఇచ్చారు. బావి పూర్తయి మిగతా సొమ్మును అడగగా నేను విలేకరిని రా, నిన్ను చంపేస్తా అంటూ పరుష జాలంతో దూషించాడు. బాధితుడు పలుమార్లు పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా అక్కడికి రాలేదు. చివరకు ప్రెస్ యూనియన్ అధ్యక్షుడుని ఆశ్రయించినా కూడా పలితం శూన్యం. పైగా పారలు, గడ్డపారలు గుంజుకుని ఏం చేసుకుంటావో చేసుకోమని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న సదరు విలేఖరిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

# సర్పంచ్‌కు వినతిపత్రం

**మల్లాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్టాపించేందుకు మొగిలిపేట్ పద్మశాలి సంఘ సభ్యులు భూ




సేకరణ కోసం మొగిలిపల్లి గ్రామ సర్పంచ్ వనతడుపుల నాగరాజుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. విగ్రహ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి విగ్రహ ప్రతిష్టాపన కు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘ అధ్యక్షులు బి. నరేష్, మల్లాపూర్ మండల కోశాధికారి జి. విజయ్, జి. గణేష్, కె. నర్సింలు, కె. శ్రీనివాస్ కె. సాయబు, కె. వెంకట్ బి. నర్సయ్య పాల్గొన్నారు.



రఘునాథపల్లి మండలం జాఫర్ గూడెం ఎంపిటిసి గూగుల్ లోతు రేనా తండ్రి కోర రుకమా నాయక్ (90) మరణవార్త తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, తోటకూర రమేష్ గూడెల్లి సురేష్, షబ్బీర్ మియా, రాము, దేవయ్య.

# ఖర్గే ముందున్న సవాళ్లు అనేకం!

మోడీ ట్రాప్‌లో పడ్డ కాంగ్రెస్ .. పార్టీ అధ్యక్ష పీఠాన్ని నెహ్రూ వారసత్వం నుంచి తప్పించుకోగలిగింది. కొత్త అధ్యక్షుడిగా ఓ దళిత నేత అయిన ఖర్గేకు అప్పగించింది. అయితే ఖర్గే కూడా మోడీ ట్రాప్‌లో కొనసాగి భారత్ ముక్త కాంగ్రెస్ నినాదం అమలుకు తోడ్పడుతారా లేక..దానిని సవాల్‌గా తీసుకుని విపక్షాలు ఇస్తున్న మోడీ ముక్త భారత్‌కు కృషి చేస్తారా అన్నది ముందుముందు జరగబోయే పరిణామాలను బట్టి తెలుస్తుంది. ఎట్టకేలకు భారత జాతీయ కాంగ్రెస్ 98వ అధ్యక్షుడుగా ఎనభైయేళ్ళ మల్లికార్జున ఖర్గే ఎన్నికయ్యారన్న ఆనందం కన్నా..ఆయన ముందున్న సవాళ్లే ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ప్రధానంగా విపక్షాలను ఒక్కతాటిపైకి తీసుకుని వచ్చి.. మోడీకి బలమైన ప్రతిపక్షాన్ని రూపొందించాలి. అలాగే దెబ్బతిన్న కాంగ్రెస్ ప్రతిష్టను పునరుజ్జీవింప చేసి ప్రజల ముందు నిలపాలి. ఈ రెండు సవాళ్లు అంత సులువైనవి కావని కూడా కొత్త అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బాగా తెలుసు. దాదాపు పాతికేళ్ళ తరువాత ఒక దళితుడు కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు కావడమన్నది ఓ యాభైయేళ్ళ తరువాత ఇదే ప్రథమం. స్వరాష్ట్రం కర్ణాటకనుంచి నిజలింగప్ప తరువాత ఆ స్థానంలో కూచోబోతున్నారు. ముందు రెండు రాష్ట్రాల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ అధ్యక్ష పీఠం ఖర్గేకు అతిపెద్ద సవాల్ కానుంది. తొలుత హిమాచల్ ఎన్నికలు, తరవాత గుజరాత్ ఎన్నిక రానుంది. హిమాచల్ ఎన్నికకు ఇప్పటికే నగారా మోగింది. గాంధీయేతరుడిని అధ్యక్ష స్థానంలో కూచోబెట్టినంత మాత్రాన ప్రజలు నమ్మి ఓటేయరు. మరోపక్క రాహుల్ గాంధీ తాను ఇక నుంచీ ఖర్గేకే సమస్త విషయాలూ నివేదిస్తాననీ, పార్టీలో తన పాత్రను కూడా ఆయనే నిర్ణయిస్తారని అనడం ద్వారా ఖర్గేను చిన్నచూపు చూడరాదన్న చిన్న హెచ్చరిక జారీ చేశారు. అధ్యక్షపీఠంలో ఖర్గే ఉన్నా ..మంత్రాంగ మంతా సోనియా, రాహుల్, ప్రియాంకలదే అన్న విషయం సామాన్యులకు కూడా తెలుసు. వారే వెనకవుండి నడిపిస్తారు. కాకపోతే ఏదైనా విజయం సాధిస్తే మాత్రం అందులో కొంత ఖర్గే ఖాతాలో పడుతుంది. వరుస పరాజయాలతో పార్టీలో రాజుకున్న అసంతృప్తితో వేగలేక రాహుల్ తప్పుకున్న తరువాత, మూడేళ్ళుగా పార్టీకి నాయకత్వం వహిస్తున్న సోనియా గాంధీ, ఎట్టకేలకు తమ కుటుంబానికి వీరవిధేయుడైన ఖర్గేను అధ్యక్షస్థానంలో కూచోబెట్టగలిగారు. ఇప్పటివరకూ, కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాక, పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్‌గా మాత్రమే తనను తాను అభివర్ణించుకుంటున్న సోనియా ఇప్పుడు ఖర్గే స్థానరలో రాజ్యసభ విపక్షనాయకుడుగా దిగ్విజయ్ సింగ్‌నో, చిదంబరాన్నో కూచోబెట్టవచ్చు. గాంధీలతో సంప్రదించే నిర్ణయాలు తీసుకుంటానని నిర్మొహమాటంగా చెప్పినా, ఖర్గేతో పార్టీకి ఏ ప్రయోజనం లేదని తీసిపారేయనక్కరలేదు. ఎన్నికల రాజకీయాల్లోనూ, సంస్థాగత వ్యవహారాల్లోనూ ఆయనకు దశాబ్దాల అనుభవం ఉన్నది. ఒకవ్యక్తికి ఒకే పదవి,



యాభైయేళ్ళలోపు వారికి, అందునా, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కీలకబాధ్యతలు అప్పగించడం వంటివి జరగవచ్చు. కాంగ్రెస్‌లో పాతుకు పోయిన వీరవిధేయతను పక్కన పెట్టి స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటే మాత్రం కొంతయినా పార్టీకి మంచిపేరు రావచ్చు. పార్టీలో కష్టపడే వారిని గుర్తించి...కోటరీలను పక్కన పెడితే బలపడవచ్చు. ఇంతకాలం పార్టీలో తాను చేయదల్చు కొని చేయలేకపోయిన మార్పులను ఇప్పుడు ఖర్గే ద్వారా రాహుల్ చేప్టే అవకాశాలు కూడా లేకపోలేదు. ఈ క్రమంలో రాజస్థాన్ లాంటి విషయంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉండవచ్చు. ఇప్పటికే ప్రకటించి న గుజరాత్, హిమాచల్ ఎన్నికలు, తరువాత మూడు ఈశాన్య రాష్ట్రాల్లో ప్రకటించబోయే ఎన్నికలు ఖర్గేకు తొలిపరీక్ష కానున్నాయి. వచ్చే ఏడాది వేసవిలో ఆయన స్వరాష్ట్రం కర్ణాటకలో జరగబోయే ఎన్నికలు కూడా ఖచ్చితంగా ఆయన సమర్థతకు పరీక్షే. కాంగ్రెస్ విజయావకాశాలు బాగున్నాయి అని కూడా అంటున్న ఈ రాష్ట్రంలో బలంగా పనిచేస్తే గెలిచే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే జరిగితే కాంగ్రెస్ పార్టీకి ఎక్కడలేని కొత్త శక్తీ వస్తుంది. సార్వత్రక ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు జవసత్వాలు వస్తాయి. మొన్నటి ఎండాకాలంలో జరిగిన ఎన్నికల్లో యూపిలో ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా ఉండివుంటే పరిస్థితి మరో విధంగా ఉండేది. అక్కడ ప్రియాంక ఛరిష్మాకు అవకాశం వచ్చేది. ఇటీవలి యూపి తదితర ఎన్నికల ఫలితాలు ప్రత్యమ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. ఇకపోతే పంజాబ్‌లో కాంగ్రెస్‌ను ఆప్ ఊడ్చేసింది. యూపిలో ప్రియాంక ప్రభావం నిల్ అని తేలిపోయింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదిం చడం లేదని మరో మారు ఓటర్లు రుజువు చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించారు. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఈ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ నావను ఎలా ముందుకు తీసుకుని వెళతారన్నదే ఖర్గే ముందున్న సమస్య. విపక్షాలను కలుపుకుని పోవడం..మోడీ దూకుడుకు అడ్డుకట్ట వేయడం...ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు చేయడం కూడా తక్షణ అవసరం. సంప్రదాయ కాంగ్రెస్ విధానాలను పక్కన పెట్టి, బుజ్జగింపు రాజకీయాలను దరి చేరనీయకుండా ఖర్గే సరికొత్త పంథాను అవలంబించాల్సి ఉంటుంది. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేస్తున్న ఆర్భాట ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టగలగాలి. ఆప్ కొత్తగా జాతీయ యవనికపై సత్తా చాటింది. పంజాబ్‌లో అధికారం దక్కించుకోవడం ఆప్‌కు జాతీయ రాజకీయాల్లో గట్టిగా నిలబడే అవకాశం దక్కింది. ఇదే ఉత్సా హంతో ఇప్పుడు గుజరాత్‌లో సత్తా చాటేందుకు ముందుకు కదులుతోంది. పంజాబ్‌లో ప్రయోగాలతో పాటు నవజ్యోత్ సింగ్ సిద్దూ జోకర్ రాజకీయాలు కూడా కాంగ్రెస్‌ను దెబ్బతీసాయి. కెప్టెన్ అమరీందర్ సింగ్‌ను తప్పించి చన్నీని సిఎంగా చేసినా.. అధికారాన్ని నిలుపుకోలేక పోయింది. అంతే గాకుండా మోడీకి ప్రత్యా మ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించారు. మరోవైపు కెసిఆర్ జాతీయ రాజకీయాల పై ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో విపక్షపార్టీలను కలుపుకుని ముందుకు సాగడం ద్వారా బలమైన ప్రత్యా మ్నాయంగా కాంగ్రెస్‌ను ఎలా తీర్చి దిద్దుతారన్నది మల్లికార్జున ఖర్గే సమర్థతపై ఆధారపడి ఉంటంది. ఖర్గే చాణక్యం ప్రదర్శిస్తే తప్ప మోడీ ముప్పును నెగ్గుకు రాలేరు. లేకుంటే మరో సీతారాం కేసరి కాగలరు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సరైన పరిష్కారం

పూర్వం కళింగ రాజ్యాన్ని ఆనందవర్మ అనే రాజు పరిపాలిస్తూ వుండేవాడు. ఆయన సమర్థుడు. మరియు కార్యదక్షుడూను. అందువల్ల ఆయన రాజ్యం సుబిక్షంగా వుండేది. పొరుగున వున్న రాజ్యం వంగదేశాన్ని అనంతవర్మ పాలించేవాడు. ఆయన భోగలాలసుడు.





ప్రజల బాగోగులు పట్టించుకునేవాడు కాదు. కాలక్రమేణా రాజ్యంలో దరిద్రం తాండవించసాగింది. అవినీతి ,నిరుద్యోగం తీవ్రమయ్యాయి. ఆరాజ్యప్రజలదృష్టి కళింగ మీద పడింది. అక్కడి కి వెళితే సుఖంగా బతక వచ్చనే భావన అందరిలో కలిగింది. వలసలు ప్రా రంభ మయ్యాయి.

అధిక సంఖ్యలో పక్క రాజ్యంనుండి వలసల వల్ల కళింగ రాజ్యంలో అనేక సమస్యలు తలెత్తాయి. చేయడానికి తగినన్ని పనులు లేక దొంగతనం లాంటి నేరాలు ఎక్కువయ్యాయి. దీన్ని గమనించి మంత్రి రాజుతో ,"ప్రభూ! కొంతవరకు మనం వలసలను భరించగలం. మన స్థాయికి మించి భరించ లేం కదా!" అన్నాడు. "అయితే ఇప్పుడు మనం ఎం చేయాలి?"అని అడిగాడు రాజు,". ప్రభూ మన శక్తి మేరకు వలసలను అదుపు చేయాల్సివుంది. వలసలు ఎక్కువయితే మన ఆర్థికపరిస్థితి ఇబ్బందుల్లో పడుతుంది. " అన్నాడు.

"అయితే వలసలు తగ్గించడానికి ఏం చేయాలి?అన్నాడు రాజు. "సరిహద్దుల్లో గట్టి కాపలా ఏర్పాటు చేయాలి. "అన్నాడు మంత్రి. "అందుకు చాలా మంది కాపలాదారుల్ని నియమించాల్సివుంటుంది. అందుకు అయ్యే ఖర్చు కూడా ఎక్కువే. పైపెచ్చు కాపలాదారులు చాలా నిజాయితీగా పని చేయాల్సివుంటుంది. అలాజరగనప్పుడు మనం చేసే వ్యయం అంతా వృధా అవుతుంది. అన్నాడు రాజు. ఈ విషయాన్ని ఆయన చాలా లోతుగా ఆలోచిస్తున్నట్లు గమనించిన మంత్రి, ఆవిషయాన్ని కొన్నాళ్ళు చర్చించకుండా ఆగాడు. తరవాత కొద్దిరోజులకు రాజుగారికి విపరీతమైన కడుపు నొప్పి వచ్చింది. వైద్యులు పరీక్షించి ,"ప్రభూ మీరు ఆహారంవిషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సివుంది". అంటూ, ఏఏ ఆహారపదార్థాలు ఎంతెంత మోతాదులో తీసుకోవాలో చెప్పారు.

అంతపురంలో వున్న అందరూ ఆందోళనపడ్డారు. ఆందోళనకు కారణం ఏమంటే అసలే భోజన ప్రియుడైన రాజు వైద్యులు చెప్పిన నియమాలు పాటించగలడా?అని. కాని ఆశ్చర్యంగా రాజు వైద్యులు చెప్పిన నియమాలను తుచ తప్పకుండా పాటించాడు. త్వరగానే వ్యాధి తగ్గు ముఖం పట్టింది. "ప్రభూ మీరు ఇంత కఠినంగా నియమాలు పాటిస్తారని వూహించలేదు. "అన్నాడు మంత్రి. "ఎందుకని? ప్రశ్నించాడు రాజు. వలసలను నిరోదిద్దామంటే మీరుఉత్సాహం చూపలేదు, అందువల్ల" అన్నాడుమంత్రి.

"దానికి దీనికి ఏం సంబంధం?"అన్నాడు రాజు. "ప్రభూ !దేహం లాంటిదే రాజ్యం కూడా దేహంలోకి చెడు పదార్థాలు ఎలా చేరకూడదో అలానే రాజ్యంలోకి కూడా చెడు చేసేవారు చేరకూడదు. మీరు ఆరోగ్యం విషయంలో ఖచ్చితంగా నియమాలు పాటించి హాని చేసే పదార్థాలను దేహంలోకి చేరకుండా జాగ్రత్తలు తీసుకుని వ్యాధి నుండి బయట పడ్డారు. కానీ అనేక సమస్యలు కలిగించే వలసల విష యంలో ఉదాసీనంగా వున్నారు,"అన్నాడు.

రాజుకు మంత్రి చెప్పిన మాటలు నచ్చాయి. వలసలను నిరోధించడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడమే గాక వంగరాజ్యం రాజుకు అనేకవిధాల నచ్చచెప్పి అక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరిగేటట్టు చూశాడు. అందుకు తగిన ఆర్థిక సహాయమూ వారికి అందించాడు. ఆరాజ్యమూ త్వరలోనే సంపన్నమైంది. కళింగకు వల సలూ, అందువల్ల వచ్చే సమస్యలుతప్పాయి.

-డా. గంగిశెట్టి శివకుమార్.

## కనుమరుగైన తీవ్రవాదం...తెరమరుగైన ఉద్యమం

### అమర వీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా

నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్రమించింది.

ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్ధాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ,



పీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ 'జనార్దన్' ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో 'వార్' కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది.

**తీవ్రవాదానికి పలువురి బలి**

ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి, బట్టపెల్లి – పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్, ప్రకాశ్, రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు, కొండపల్లి జగన్నాథ రావు, పెద్దనవేని రాయమల్లు, రాగయ్య, బసవరాజు అంజయ్య, మహేశ్, ఉమాపతిరావు రామడుగు జనార్ద్రనా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకర్, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావు, బొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్య, మూల జగన్, పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు, ముదాం ఆది రెడ్డి, మరియు సారంగాపూర్ మండల వాస్తవ్యు లైన గంగాధర సుధా కర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ్డి, మడిగెల మాధవ రెడ్డి, వేల దేవరావు, అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్య, రామడుగు నర్సింగరావు, చంద్రశేఖర్రావు, బాలె చిరంజీవి, సబ్బ నర్సయ్య, నూతులు రాఘవరెడ్డి, పడిగల మాధవరెడ్డి, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ఆప్‌ను దెబ్బకొట్టే ఎత్తుల్లో బిజెపి

### గుజరాత్‌లో సత్తా చాటేందుకు కేజ్రీవాల్‌పై ఎత్తులు

**న్యూఢిల్లీ,అక్టోబర్20:** ఆప్‌ను దెబ్బకొట్టాలని బిజెపి చూస్తోంది. బిజెపిని నిలువరించాలని ఆప్ వ్యూహాలు పన్నుతోంది. ఈ క్రమంలో తాజాగా హిమాచల్, గుజరాత్‌లలో సత్తా చాటాలని కేజ్రీవాల్ సన్నద్ధం అవుతున్నారు. ఇందుకు అనుగుణంగా పథకాలు ప్రకటిస్తున్నారు. ఈ




క్రమంలో గుజరాత్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేస్తామని హామీలు గుప్పించారు. ఢిల్లీతో మొదలైన ఆప్ ప్రస్థానం ఇప్పుడు పంజాబ్‌కు పాకింది. గుజరాత్‌లో కూడా అలజడి సృష్టిస్తామని చెబుతోంది. బిజెపికి కూడా ఆప్‌తో భయం ఉంది. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడం అన్నది ఆపార్టీ ఎదుగుదలను సూచిస్తోంది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడిన దరిమిలా ఆప్ ప్రభావం చూపుతోంది. దేశం యావత్తూ ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్న వేళ బిజెపి ఆప్ పట్ల అప్రమత్తంగా ఉంటోంది. గుజరాత్‌లో ఏ మాత్రం తలకిందులు అయినా ప్రధాని మోడీ చరిష్మాకు సవాల్ కానుంది. ప్రజలు ఇంకా మోడీపట్ల విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. గుజరాత్ మనుగడపైనే బిజెపి భవితవ్యం ఆధారపడి ఉందన్న వాదన మేరకు అక్కడ ప్రధాని మోడీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. అనేక కార్యక్రమాలను హిమాచల్, గుజరాత్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇక ఆ పార్టీకి తిరుగులేదని నిరూపించాయి. అలాగే ప్రత్యామ్నాయ రాకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఆధారపడి ఉన్న సందర్భంలో ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు అవకాశం ఉందని పరోక్ష సంకేతాలు వస్తున్నాయి. మమతా బెనర్జీ లేదా మరొకరో కాకుండా కేజ్రీవాల్‌కే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణ సిఎం కెసిఆర్ గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నుతున్నారు. అయితే రాష్ట్రపతి ఎన్నికతో మొదలు పెట్టి మోడీని ఢీకొనాలన్న ఆలోచనలకు గండిపడింది. మోడీని నిలువరించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు కేజ్రీవాల్ కీలకం కానున్నారు. ఆయనను ముందు పెడితేనే ప్రత్యామ్నాయ రాకీయాలు సాధ్యం అని తాజా పరిణామాలను బట్టి అర్థం చేసుకోవాలి. యూపిలో ప్రియాంక ప్రభావం ఏ మాత్రం లేదన్నది తేలడంతో ఇక కాంగ్రెస్ పార్టీని ముందుకు పెట్టి నడవడం వల్ల లాభం ఉండకపోవచ్చు. పంజాబ్‌లో కాంగ్రెస్ అధికారం నిలబెట్టు కోలేక పోవడం రాహుల్ వైఫల్యం గానే చూడాలి. సిద్దూ లాంటి నేతలను ప్రోత్సహించడం మొదటికే మోసం వచ్చింది. అంతేగాకుండా ఢిల్లీకి పరిమితం అయిన ఆప్ పంజాబ్‌లో పాగా వేయడం అన్నది ప్రత్యామ్నాయ రాజకీయాల్లో మార్పునకు సంకేతంగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకోవచ్చు. ఇదే సందర్భంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యమ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి. ఆప్ ఏ మేరకు విపక్ష పార్టీలకు సూత్రంగా నిలుస్తుందన్నది రానున్న రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తుంది. ఆప్ నేతలపై అణచివేతలు, కేసులు పెడుతున్నా బెదరకుండా ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో గుజరాత్ మోడీకి సవాల్ కానుంది.

## ఓటర్ల నాడి పట్టలేకపోతున్న పార్టీల నేతలు

### ఎవరు ఓటు వేస్తారో..వేయరో తెలియని సందిగ్ధత
### రాజకీయపార్టీలను మించి తెలివి మీరిన ప్రజలు
### అన్ని పార్టీల నుంచి అందినకాడికి లాగే యత్నాలు

**నల్లగొండ,అక్టోబర్20:** మునుగోడు ఓటర్లు చిరునవ్వుతోనే అన్ని పార్టీలను ఆదరిస్తున్నారు. నీకే నా ఓటు అంటూ మభ్యపెడుతున్నారు. నేతల మభయ పెట్టే వాగ్దానాలను ముసిముసి నవ్వులతోనే తిప్పి కొడుతున్నారు. మీకే




కాదు మాకూ తెలివుందని రుజువు చేయబోతున్నారు. మనసులో ఏముందో పసిగట్ట డం నేతలకు కష్టంగా మారింది. ఒకవైపు ఎన్నిక తేదీ సమీపిస్తున్నా..ప్రచారం ఉధృతంగా సాగుతున్నా.. పందేరాలు చేస్తున్నా.. ప్రజానాడి అంతుచిక్కకుండా ఉండడంతో పార్టీలు కలవరపడుతున్నాయి. సాధారణ ఓటర్లే కాదు.. వివిధ సామాజిక వర్గాల నేతలు కూడా ఇదే పంథాను అనుసరిస్తున్నారు. ఆయా పార్టీల నేతలు ప్రజలను కలుస్తూ.. పార్టీకి అండగా నిలవాలని కోరుతురు. తాము గెలిస్తే చేయబోయే కార్యక్ర మాల గురించి వివరిస్తున్నారు. వారు అన్నీ విని ఊరుకుంటున్నారు. పార్టీల కీలక నేతలతో సమావేశం అయినా ఆయా సామాజికవర్గాల నేతలు ఇంకా ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. చర్చించుకుని నిర్ణయం తీసుకుంటా మంటూ పార్టీలతోనూ టచ్‌లో ఉంటున్నారు. ఎలాగూ ఎన్నికల్లో గెలిచాక ఆ నేతలెవరూ మళ్లీ కనపడరు కాబట్టి.. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకుందామన్న చందంగా ఇప్పుడే వీలైనంత ఎక్కువ ప్రయోజనం పొందాలని వారు భావిస్తున్నారు. ఏ మండలంలో చూసినా.. పలు సామాజికవర్గాల ప్రతినిధులు, కుల సంఘాలు, మహిళా సంఘాల తీరు ఇలాగే కనిపిస్తోంది. మునుగోడులో క్షేత్రస్థాయి నాయకులు నిలకడగా ఒక పార్టీలో ఉండకుండా జంపింగులు చేయడాన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్జీటీసీ, ఎంపీపీ ఇలా పలువురు స్థానిక నేతలు అనేకసార్లు పార్టీ మారుతున్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి, అక్కడినుంచి టీఆర్ఎస్‌లోకి కొందరు మారితే.. మరికొందరు టీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి, కాంగ్రెస్‌లోకి.. బీజేపీ నుంచి టీఆర్ఎస్‌లోకి.. ఇలా తారుమారు అవుతూనే ఉన్నారు. దీంతో అలా పార్టీలు మారిన స్థానిక నేతల వెంట ఉండే ఓటర్లు.. వారిని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. డబ్బు ప్రలోభాల కారణంగా చివరిదాకా వారివైపే ఉంటారన్న గ్యారంటీ లేకుండా పోయింది. విపరీతమైన డబ్బు ప్రవాహం మునుగోడులో స్థానిక నేతలు–వారి వెంట ఉండే ప్రజల మధ్య కూడా అంతరం సృష్టిస్తోంది. దీంతో సర్వేల కోసం వచ్చినవారు, రాజకీయ విశ్లేషకులూ అవాక్కవుతున్నారు. ఓటర్ల నాడి అంతుచిక్కక ఇబ్బంది పడుతు న్నారు. ఈ క్రమంలో నేతలు పోటీపడి మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. పార్టీలు ఇస్తున్న ఆకర్షణీయమైన ఆఫర్ల ప్యాకేజీ విలువ గంట గంటకూ మారుతోంది. ఎవరి సత్తా ఏమిటో అన్నచందంగా చిట్టచివరి దాకా వేచిచూద్దామనే ధోరణిలో ఓటర్లు ఉన్నారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడు ఓటుకు ఇంత రేటు అని ప్రచారం అవుతుంది. దానికి కాస్త అటూ ఇటూగా పార్టీలు డబ్బు పంపిణీ చేస్తాయి. ప్రజలు ఏ పార్టీకి ఓటు వేయాలో నిర్ణయించుకుంటారు. అక్కడితో ఆ కథ ముగిసిపోతుంది. కానీ, మునుగోడులో డబ్బు, ఇతర ప్రలోభాలు పతాకస్థాయికి చేరుకోవ డంతో ఓటర్ల నాడి పట్టడం కష్టంగా మారింది. ఏ పార్టీకి ఓటేస్తారో తేల్చిచెప్ప ట్లేదు. ప్రధాన రాజకీయ పక్షాల నుంచి ఆఫర్లు వెల్లువెత్తుతుండడంతో సాచివేత వైఖరి అవలంబిస్తున్నారు. తాము ఒకవైపున ఉన్నామని పక్కాగా తెలిపోతే ఇంకో పక్షం వారు ఇవ్వాల్సింది ఇవ్వకుండా పక్కన పెట్టేస్తారేమో అన్న తెలివితో వ్యవహరిస్తున్నారు. సర్వేల పేరుతో ఎవరైనా వెళ్లి అడిగినా కూడా.. తొందరేముంది సమయం ఉంది కదా అని చెప్పి తప్పించు కుంటున్నారు తప్ప తమ ఓటు ఎవరికో చూచాయగానైనా చెప్పట్లేదు. ఇకపోతే 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే మహిళా ఓటర్ల సంఖ్య పెరిగింది. నియోజకవర్గంలో సగం ఓట్లు కలిగిన మహిళలు ప్రతిసారీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ ఉండే స్వయం సహాయక సంఘాలద్వారా మహిళల ఓట్లపై పార్టీలు దృష్టి సారిస్తుంటాయి. కానీ, ఈసారి మహిళలదీ మౌనమే.

### మర్రిగూడకు ఇచ్చిన
# హామీలు ఏమయ్యాయి

**జెపి నాడ్డాకు ట్విట్టర్‌లో సవాల్ చేసిన హరీష్ రావు**

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** అబద్ధపు హామీలిస్తూ, ప్రజల గోడు పట్టని బీజేపీ నేతల్లారా ఏ మొహం పెట్టుకుని ఓట్లడగడానికి మునుగోడుకు వస్తున్నారని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. 2016లో మర్రిగూడెం పర్యటన సందర్భంగా నాటి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని మంత్రి హరీశ్ రావు ట్వీట్ చేశారు. 'మీ హామీలు ఏమయ్యాయి జేపీ నడ్డా గారు..?. 2016లో మర్రిగూడలో నాడు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగా, మీరు పర్యటిస్తూ ఎ÷-లోరైడ్ రీసెర్చ్ అండ్ మిటిగేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తమన్నరు. మీరు హామీ ఇచ్చి ఆరేళ్లయింది. ఈ సెంటర్ ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వం చౌటుప్పల్‌లో 8.2 ఎకరాల స్థలం కేటాయించింది. ఆరేళ్లయినా కేంద్రం ఎ÷-లోరైడ్ రీసెర్చ్ సెంటర్‌కు నయా పైసా ఇవ్వలేదు. మర్రిగూడలో 300 పడకల ఆసుపత్రి నిర్మిస్తమని కూడా హామీ ఇచ్చారు. అబద్ధపు హామీలిస్తూ, ప్రజా గోడు పట్టని బీజేపీ నేతల్లారా ఏం మొహం పెట్టుకుని ఓట్లడగడానికి మునుగోడుకు వస్తున్నరు. ఈ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పడం ఖాయం.' అని మంత్రి హరీశ్ రావు ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు కన్నుమూత

**వృద్ధాప్య సమస్యలతో చికిత్స పొందుతూ మృతి**

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు కన్నుమూశారు. 87 ఏండ్ల ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపై పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. జగపతిరావు 1935లో జన్మించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన మొదటిసారిగా అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. తర్వాత 1978లో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించారు. కాగా, 1989లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా కరీంనగర్ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ అనుబంధ సభ్యుడిగా కొనసాగారు. కొంతకాలంపాటు తెలంగాణ లెజిస్లేచర్ ఫోరం కన్వీనర్‌గా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. కాగా, జగపతిరావు మృతి పట్ల ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం తెలిపారు. ఆయన స్వాతంత్య సమరయోధుడని, తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారని చెప్పారు.

## ఫైనాన్స్ వేధింపులకు వ్యక్తి మృతి

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు ఓ వ్యక్తి బలయ్యాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. ఫైనాన్స్ కంపెనీ వేధింపులు తాళలేక నిజాముద్దీన్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నిజాముద్దీన్ రెండు బ్యాంక్‌ల ఈఎంఐ ద్వారా రెండు ఫోన్లను కొన్నాడు. పెండింగ్ అమౌంట్ రూ.4 వేలు చెల్లించాలంటూ ÷నాన్స్ ఏజెంట్లు నిజాముద్దీన్ ఇంటికి వచ్చి వేధించారు. ఏజెంట్ల వేధింపులు తాళలేక బాధితుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు నిజాముద్దీన్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. ఈ ఘటనపై కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు... నిజాముద్దీన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

### టిఆర్ఎస్‌లో చేరిన
# రాజగోపాల్ అనుచరులు

**నల్లగొండ,అక్టోబర్20(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి



షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. రాజగోపాల్ రెడ్డి శిష్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, అయితగోని విజయ్ షాకిచ్చారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో గోవర్ధన్ రెడ్డి, విజయ్ టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి నరసింహారెడ్డి, సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్ పాల్గొన్నారు.ఇక ఆరు నెలల క్రితం బీజేపీలో చేరిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు భిక్షమయ్య గౌడ్ బహిరంగ లేఖ విడుదల చేశారు. బీజేపీ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయలేదని మండిపడ్డారు.

# మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందే యత్నం

**టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి**

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్20(ప్రజామంటలు):** మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్దిపొందాలని ప్రయత్నిస్తున్న మతోన్మాద శక్తులను మునుగోడు ఉప ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్, యాదాద్రి భువనగిరి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రాంత ప్రజల అభివృద్ధికి ఏనాడూ పట్టించుకోలేదని ఆరోపించారు. ఓటర్లకు మాయమాటలు చెప్పి డబ్బుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాలయ్య, మండల అధ్యక్షుడు భాస్కర్, సీపీఎం మండల అధ్యక్షుడు యాదిరెడ్డి, జనగాం సర్పంచ్ కలమ్మ ,ఎంపీటీసీ రాములమ్మ పెంటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముసద్దీలాల్ జువెలర్స్ కేసులో శేఖర్ గుప్తా మోసాలు

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** ముసద్దీలాల్ జ్యువెల్లర్స్ కేసు రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 5 ప్రదేశాల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. రూ.149.10 కోట్ల విలువైన బంగారం, 1.96 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. కుంభకోణం కేసులో సుఖేష్‌గుప్తాను అరెస్ట్ చేసినట్లు పేర్కొంది. బయ్యర్స్ క్రెడిట్ స్కీమ్ కింద బంగారం తీసుకుని సుఖేష్‌గుప్తా మోసాలకు పాల్పడినట్లు ఈడీ పేర్కొంది. రూ.504.34 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ తెలిపింది.సుఖేష్ గుప్తా తీసుకున్న రుణంపై ఒప్పందం కుదుర్చుకుందని వెల్లడించింది. ఒప్పందాన్ని సైతం సుఖేష్ గుప్తా ఉల్లంఘించినట్లు ఈడీ పేర్కొంది. ఓఎంలోని కొందరు అధికారులతో కుమ్మక్కై గుప్తా మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. బంగారం విక్రయంపై వచ్చిన నగదును సొంత ఖాతాలకు సుఖేష్ గుప్తా మళ్లించినట్లు ఈడీ గుర్తించింది.

# గడపగడపకూ టిఆర్ఎస్ ప్రచారం

**రమణతో కలసి ఎర్రబెల్లి ప్రచారం ఉధృతం - ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మంత్రి**

**నల్లగొండ,అక్టోబర్20(ప్రజామంటలు):** మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు వాడవాడన తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తు న్నారు. గడపగడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. మునుగోడు అభివృద్ధి టీఆర్ఎస్‌తో సాధ్యమని అందువల్ల పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ ఎల్ రమణతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చండూరు మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీలోని ఒకటి, రెండో వార్డుల్లో ఇల్లిళ్లూ తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు, సారు, సర్కారును మరవొద్దని సూచించారు. ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిపించాలన్నారు. మంత్రికి మహిళలు, రెండు వార్డుల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లతో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ టిఆర్ఎస్, కారు గుర్తుకు ఓటు వేయాలని మంత్రి అభ్యర్థించారు. ప్రజలను కలుస్తూ, వారి కష్ట సుఖాలను



తెలుసుకుంటూ, వారితో మాట్లాడుతూ, ఫోటోలు దిగుతూ, ప్రచారం నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లితో పాటు ఎమ్మెల్సీ ఎల్.రమణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం, చండూరు లోని 2వ, 3వ వార్డులను దత్తత తీసుకుంటున్నానని తెలిపారు. ఈ రెండు వార్డుల రూపు రేఖలు మారుస్తామని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. సిసి రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మిస్తామని, అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఇప్పటిదాకా మిమ్మల్ని నిర్లక్ష్యం చేసిన వాళ్ళను ఓడిస్తామని ఎర్రబెల్లి పేర్కొన్నారు. కారు, సారు, సర్కారు ను మరువొద్దని కోరారు. మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ ను గెలిపించాలన్నారు. అంతకుముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రయాణిస్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. పలివెల చెక్‌పోస్టు వద్ద మంత్రి కాన్వాయ్‌ని ఆపిన పోలీసులు.. ఆయన కారుతోపాటు మిగిలిన వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గట్టుప్పల్ మండలంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో కలిసి పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. మునుగోడులో నిలిచిన అభివృద్ధి కొనసాగాలనే ఉపన్నికల్లో తనను గెలిపించాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిన రాజగోపాల్ రెడ్డి.. కాంట్రాక్టుల కోసం బీజేపీకి అమ్ముడుపోయాడని విమర్శించారు.

# తిరుమలలో ఉద్యానవనాలకు పూర్వ వైభవం

**ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటుకు కృషి**

**అధికారులకు సూచించిన ఇవో ధర్మారెడ్డి**

**తిరుమల,అక్టోబర్20(ప్రజామంటలు):** తిరుమలలో ఉద్యానవనాలకు పూర్వ వైభవం తీసుకురావాలని టీటీడీ సిబ్బందిని ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏవీ ధర్మారెడ్డి సూచించారు. తిరుమలకు వచ్చే భక్తులకు ఆహ్లాదకరంగా ఉండేలా ఉద్యానవనాలను తీర్చిదిద్దాలన్నారు. దాతల సహకారంతో జీఎన్సి టోల్ గేట్ వద్ద గల గీతోపదేశం పార్కు, జీఎన్సి నుంచి బస్టాండ్ వరకు రోడ్డుకు కుడి వైపున గల పార్కు, శంఖుమిట్ట వద్ద ఉన్న నామాల పార్కు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోపల, శ్రీ పద్మావతి విశ్రాంతి గృహం వద్ద రంగురంగుల పుష్పాలు, పచ్చని మొక్కలతో చక్కగా పార్కులను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో సీనియర్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నారాయణగిరిలో రెండు నెలల్లో ఉద్యానవనాలను పూర్తిగా అభివృద్ధి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. తిరుమల అటవీ ప్రాంతంలో అకేషియా చెట్ల స్థానంలో సాంప్రదాయ మొక్కలు పెంచాలని, ఔటర్ రింగ్ రోడ్డులో ఆహ్లాదకరంగా మొక్కల పెంపకం చేపట్టాలని కోరారు. విభాగాల వారీగా ఎన్నో ఏండ్లుగా లక్షలాదిగా ఉన్న ÷ళ్లు, ఇతర రికార్డులను ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా డిజిటైజ్ చేసి భద్రపరచాలని ఆదేశించారు. తిరుమలలోని ఎస్వీ మ్యూజియం అభివృద్ధికి సంబంధించి టాటా సంస్థ ముందుకు వచ్చిందని, అక్కడ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. తిరుమల నూతన పరకామణి భవనానికి అవసరమైన యంత్రాలను మరో నెలలోపు సమకూర్చుకోవాలని ఏవీ ధర్మారెడ్డి అధికారులకు సూచించారు.



టీటీడీపై వస్తున్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు వీలుగా తగిన చర్యలు చేపట్టాలని న్యాయ విభాగం అధికారులను కోరారు. పాలనలో మరింత సమర్థత పెంచేందుకు వీలుగా నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలని, తద్వారా రోజువారీ పాలన వ్యవహారాల పర్యవేక్షణకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుందని చెప్పారు. అనంతరం పే అండ్ అకౌంట్స్, విద్య విభాగాలకు సంబంధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఈఓ పరిశీలించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈఓలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్ఓ నరసింహ కిషోర్, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్ కుమార్, ఎఫ్ఏసీఏఓ బాలాజి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

### అంగట్లో అమ్మకానికి
# దసరా చీరలు

**కుప్పలు పోసి అమ్ముతున్న వ్యాపారులు**

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరలు ఇప్పుడు అంగట్లో దర్శనమిస్తున్నాయి. అంగట్లో కొందరు వ్యాపారులు కుప్పలుపోసి అమ్ముతున్నారు. జగిత్యాల జిల్లా అంగడి బజారులో బతుకమ్మ చీరలను మూటలతో తీసుకువచ్చి సేల్స్ చేస్తున్నారు. గ్రామాల్లో చీరలు కొంటా మంటూ తిరుగుతూ పోగుచేసి..అలా తీసుకువచ్చిన వాటిని అంగట్లో 30 నుంచి 50 రూపాయలు అమ్ముతున్నారు. గ్రామాల్లో తిరిగి చీరలకు బదులు వంట పాత్రలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. బతుకమ్మ చీరలను వ్యాపారులు అంగట్లో లాభంతో అమ్ముకుంటున్నారు. మరికొన్నిచోట్ల కూరగాయల తోటలకు చుట్టూ రక్షణగా కడుతున్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రంలో స్వామి వారికి మొక్కల కింద బతుకమ్మ చీరలను సమర్పిస్తున్నారు. కోట్లు వెచ్చించిన బతుకమ్మ చీరల పథకం ఇలా వ్యాపారులకు లాభం తెచ్చి పెడుతోంది.ప్రతి దసరా పండుగ సందర్భంగా.. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చీరలను కానుకగా అందిస్తోంది. రేషన్ కార్డులో పేరు ఉండి 18 ఏళ్లు పైబడిన అర్హులైన ప్రతి మహిళలకు చీరలు అందిస్తోంది. సిరిసిల్ల మరమగ్గాలపై నేతన్నలు చీరలను తయారు చేస్తుంటారు. ఇందుకు గాను ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. 2017లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. 2022 దసరా పండుగ సందర్భంగా చీరలను పంపిణీ చేసింది. కానీ..చీరల నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చీరలు కట్టుకోవడానికి కూడా పనికి రావని చెబుతూ.. వేర్వేరు అవసరాల కోసం ఉపయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలో సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



# టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపు**

**చౌటుప్పల్,అక్టోబర్20(ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ టీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ వచ్చేలా మునుగోడు ఓటర్లను మరింత చైతన్యపరచాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి టీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్



మండలం డి.నాగారాం గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. ముఖ్యంగా ఎన్నో దశాబ్దాలుగా ఎ÷-లోరైడ్ సమస్యతో బాధపడుతున్న ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పనితనాన్ని వివరించాలన్నారు. అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించాలని సూచించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. దండు మల్కాపూర్ గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఇదిలావుంటే మునుగోడులో బీజేపీకి ఓటమి తప్పదని, అందుకే ఆ పార్టీ అడ్డదారులు తొక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు రిటర్నింగ్ ఆఫీసర్ బదిలీ వ్యవహారంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని పేర్కొన్నారు. బీజేపీ రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నదని అన్నారు. 2011లోనే సస్పెండ్ చేసిన రొడ్డు రోలర్ గుర్తును తిరిగి పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని అపహాస్యం చేయడమే అని పేర్కొన్నారు. గతంలో తమ అభ్యర్థన మేరకు రోడ్డు రోలర్ గుర్తును తొలగించి, మరోసారి తిరిగి ఈ ఎన్నికల్లో రోడ్డు రోలర్‌ను తేవడం ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధం అని చెప్పారు. తమ పార్టీ కారు గుర్తును పోలిన గుర్తులతో అయోమయానికి గురిచేసి దొడ్డిదారిన ఓట్లు పొందే కుటిల ప్రయత్నాన్ని బీజేపీ చేస్తుందని నిప్పులు చెరిగారు. స్వేచ్ఛగా ఎన్నిక రాజ్యాంగ స్ఫూర్తికి ఇది విఘాతం కలిగిస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగబద్ధ సంస్థలను తన స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడాన్ని ప్రజలు గమనించాలని సూచించారు.

## మునుగోడులో ప్రజాస్వామ్యం అపహాస్యం

**డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ: ఉత్తమ్**

**హైదరాబాద్,అక్టోబర్20(ప్రజామంటలు):** మునుగోడులో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా బీజేపీ, టీఆర్ఎస్ ప్రవర్తిస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మద్యం, డబ్బులతో గెలవాలని బీజేపీ,



టీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. మునుగోడులో బీజేపీ, టీఆర్ఎస్ పంచుతున్న డబ్బంతా ప్రజల నుంచి దోచుకున్నదేనని అన్నారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్యం గలవారని.. బీజేపీ టీఆర్ఎస్ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్‌ను గెలపిస్తారని చెప్పారు. ఎన్నికల పక్రియలో ఎన్ని అవకతవకలు జరిగినా ఎన్నికల సంఘం పట్టించుకోవడం లేదని ఉత్తమ్ మండిపడ్డారు. రాజకీయాలు ఇంత దిగజారడానికి కేసీఆరే కారణమని విమర్శించారు. 23న తెలంగాణలోకి రాహుల్ యాత్ర ఎంటరవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్?ను కలిసే వారిలో మేధావులు ఉంటారన్నారు. దేశ హితం కోసం రాహుల్ చేపట్టిన యాత్రలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని.. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ సమస్య రెట్టింపు అయ్యిందని మండిపడ్డారు.

### ప్రజలకోసమే
## రాజీనామా అంటే నమ్మాలా..?

**ప్రచారంలో రాజగోపాల్‌పై తలసాని విమర్శలు**

**నల్లగొండ,అక్టోబర్20(ప్రజామంటలు):** బిజెపిలో చేరి కాంట్రాక్టులు పొంది,నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు రాజగోపాల్ రెడ్డి అబద్ధం ఆడుతున్నారని రాష్ట్ర మంత్రి తలసాని



శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఆయన ఎందుకు రాజీనామా చేశారో.. ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో మంత్రి, టీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలలో లేనిది రాజగోపాల్ రెడ్డికి ఇప్పుడు అభివృద్ధి గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు.అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన స్థాయిలో ప్రజలకు చేరువ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నియోజకవర్గ ఓటర్లు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు.

# చండూరులో బిజెపి చేనేత సభ

**నేతన్నల ఓట్లపై నేతల ప్రత్యేక దృష్టి**

**నల్గొండ,అక్టోబర్20:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో చేనేత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యకర్గ సభ్యులు, మునుగోడు ఉప ఎన్నిక స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ రాజసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చేనేత నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పద్మశాలీలు ఉన్నారు. వీరి ఓట్లు చాలా కీలకం. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీలు నియోజకవర్గంలో ప్రచారాన్ని మరింత హోరెత్తిస్తున్నాయి. అన్ని పార్టీల నాయకులు ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. నియోజకవర్గంలో 2.41 లక్షల మంది ఓటర్లు ఉండగా.. ఇందులో అత్యధికంగా 1.60 లక్షల మంది బీసీలే ఉన్నారు. మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ప్రచారంలో మరింత స్పీడు పెంచాయి. టీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి పాల్వాయి స్రవంతి, బీఎస్పీ నుంచి అందోజు శంకరాచారి, టీజేఎస్ నుంచి పల్లె వినయ్ కుమార్ బరిలో ఉన్నారు.

### సమాజంపట్ల బాధ్యత

## ప్రతి విద్యార్థికి అలవర్చుకోవాలి

**భీమదేవరపల్లి అక్టోబర్ 20 ప్రజా మంటలు** స్థానిక ఏకెవిఆర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు క్లీన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా కాలేజ్ ఆవరణలో



శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు, విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం పెంపొందాలనే లక్ష్యంతో జాతీయ సేవా పథకంలో విద్యార్థులు అలవర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ల కుమారస్వామి, చిట్యాల నరేష్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మరణించిన

## టీచర్ 'షేక్ మలన్'



**ముల్లాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మల్లాపూర్ టీచర్ షేక్ మలన్ అనారోగ్యంతో మరణించారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ టీటీయు జగిత్యాల జిల్లా శాఖ ప్రగాఢ సానుభూతి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాపూర్ లో పనిచేస్తున్న సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు షేక్ మలన్ అనారోగ్యంతో మరణించారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సిపియస్ ఉద్యోగి కావున వారి కుటుంబానికి ఎలాంటి బెనిఫిట్ రావు. కావున ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఒక్కరికి ఉద్యోగం కలిపించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ టీటీయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మరణించిన అంజగౌడ్, కుటుంబ సభ్యులకు జువ్వాడి పరామర్శ

**మెట్ పల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మెటుపల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి కింద పడి మరణించిన అంజగౌడ్ కుటుంబ



సభ్యులను టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు పరామర్శించారు. అనంతరం జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ.... మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రెసియా ఇవ్వాలని అని అన్నారు. అనంతరం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో అల్లాల బుచ్చిరాజం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు పరామర్శించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి అందే మారుతి వున్నారు.

### కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ

## పూర్వ వైభవం కోసం పనిచేద్దాం

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం కోసం ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం ప్రతిప్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఏఐసిసి అధ్యక్షులు ఎన్నిక పట్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ 130 ఎండ్ల చరిత్ర



గల కాంగ్రెస్ పార్టీకి సమర్థుడు పార్టీకి విధేయుడు, 9 సార్లు ఎమ్మెల్యే గా ఎంపీ గా కర్ణాటక నుండి గెలుపొందిన కాంగ్రెస్ లో ఉన్న సమర్థుడైన నాయకునికి ,దేశవ్యాప్తంగా ఓటింగ్ జరిపించి 9500అంది ప్రతినిదులు ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక కావడం దేశ రాజకీయాలలో కాంగ్రెస్ ప్రజా స్వామ్య విలువలకు కాంగ్రెస్ పార్టీ మెరుగులు దిద్దిందని అన్నారు. అనుభవ గల నాయకుడిగా పేద ఇంటి దళిత బిడ్డగా ఎంపిక కావడం కాంగ్రెస్, నాయకులకు ,కార్యకర్తలకు కాంగ్రెస్ పక్షాన నిలబడిన వారికి స్ఫూర్తి దాయకమని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీనీ దేశం, రాష్ట్రంలో అధికారం లోకి తీసుక రావాలని, రాహుల్ గాంధీ "భారత్ జూడో యాత్ర స్ఫూర్తి తో పార్టీని అధికారంలోకి తెచ్చి రాహుల్ ను ప్రధాన మంత్రి చేయాలని, కోరుతూ అట్టడుగు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

- జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బోనగిరి దేవయ్య, బోయిన పల్లి ప్రసాదరావు

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షునిగా బోనగిరి దేవయ్య ప్రధాన కార్యదర్శిగా బోయినపల్లి ప్రసాద్ రావు లు ఎన్నికయ్యారు. స్థానిక గీతా గ్రంథాలయంలో జరిగిన ఆ సంఘ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా గుండు సాయి మధుకర్, ఆకు రాజేందర్ లు వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ విభాగ్ ప్రచారక్ దేవేంద్ర జి .. రాష్ట్ర సహాధ్యక్షులు ఆయిల్నేని నరేందర్ రావు తాజా మాజీ అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, రాష్ట్ర బాధ్యులు గడ్డం మహిపాల్ రెడ్డి, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, రొట్టె శ్రీనివాస్, జిల్లా నాయకులు చెరుకు మహేశ్వర శర్మ, అందే శివ ప్రసాద్, గుర్రాల ప్రేమ్ కుమార్, కాసెట్టి రమేష్, శోభారాణి , శ్రావణి, రఘునందన్, రాజేందర్ తోపాటు జిల్లాలోని 18 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాద్ రావు లు మాట్లాడుతూ.... తమపై ఉంచిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తామని తమ ఎన్నికకు సహకరించిన





సంఘ పెద్దలకు రాష్ట్ర నాయకులకు జిల్లా కార్యవర్గ సభ్యులకు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో జిల్లా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు.

### అభివృద్ధి ప్రదాత!

## ఇదేనా అభివృద్ధి అంటే...?

- అభివృద్ధి చేస్తారా? రాజీనామా చేసారా?
- అంబేద్కర్ ముందు జలమయమైన రోడ్లు
- బురద నీటిలో చేపలు పట్టి నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**చిగురుమామిడి అక్టోబర్ 20 ( ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ ముందు నుంచి రాజన్నపల్లె వరకు గల ప్రధానరహదారి మీద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాటిలో నీళ్ళు నిలిచి ప్రయాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున అంబేద్కర్ విగ్రహం ముందున్న బురదనీటిలో చేపలు పట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.... అభివృద్ధి ప్రదాత అంటూ గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే ఈ దుస్థితికి కారణం కాదా? అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులేమో ప్రెస్ మీట్ పెట్టి అభివృద్ధి ప్రదాత సహకారంతో 75లక్షలతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మీ 75లక్షల అభివృద్ధి ఇదేనా అంటూ నిలదీశారు. అభివృద్ధి చేయడం చేతకాక స్వంత డబ్బా కొట్టుకోవడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే రాజీనామా చేస్తే హుజురాబాద్, మునుగోడు లాగా శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది కావొచ్చని కాబట్టి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ పోరులో పైచేయి సాధించాలనే ఆత్రుతను అభివృద్ధిలో చూపించాలని మండల ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. మండల కేంద్రంలో ఇలాంటి దుస్థితి ఉన్నందుకు ప్రజాప్రతినిధులతో పాటు, అధికార పార్టీ నాయకులు సిగ్గుపడాలన్నారు. వారం రోజుల్లో ఈరోడ్డును అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో అభివృద్ధి చేయని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ రోడ్డుపై వంటావార్పు చేస్తామని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన





కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్. జిల్లా అధికారప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబొద్దీన్ పట్టణశాఖ అధ్యక్షులు పూల లచ్చి రెడ్డి లంబాడి పల్లె అధ్యక్షులు కాటం రత్నాకర్ రెడ్డి సుందరగిరి గ్రామశాఖ అధ్యక్షులు ఎనగందుల లక్మన్ పీచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పీచు మల్లారెడ్డి మండల సీనియర్ నాయకులు ముస్కుల ప్రభాకర్ రెడ్డి, మురహరి రెడ్డి, బండ సంపతి గందే రాజయ్య, అనురెడ్డి తిరుపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, సాగర్, నరేందర్ సింగ్, పొన్నం సంపతి, పొన్నం సది, జిల్లెల భగవాన్ ప్రసాద్ తిరుపతి రెడ్డి, వడియాల సంతోష్ రెడ్డి , కక్కెర్ల సంపతి కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి యాదగిరి, బోయిని వేణు, గట్టు ప్రశాంత్, జిల్లెల్ల రమేష్, సంధి రాజిరెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో

## ముద్రించాలని హెూం మినిస్టర్‌కు వినతి

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మాత్యులు మహ్మద్ అలీ ని కలసి వినతి పత్రం హైదరాబాద్ లో అందజేశారు. ఈ సందర్బంగా డా. జేరిపోతుల పరశు రామ్ మాట్లాడుతూ చిత్రపటాన్ని పెట్టాలని నెంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా ఢిల్లీలో కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, నూతనంగా నిర్మించే పార్లమెంటు అంబేద్కర్ పేరు పెట్టాలని, జ్ఞాన యుద్ధ సభ నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమం సభ్యులు పార్లమెంట్ సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొంటున్నారని, ప్రజలు ప్రజాస్వామిక వాదులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేసే ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. హెూం శాఖ మాత్యులు మహ్మద్ అలీ మాట్లాడుతూ.... అంబేద్కర్, భారత రాజ్యంగం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవం ఉంది కనుకనే సియం కేసీఆర్ నూతన పార్లమెంట్ కు అంబేద్కర్



పేరు పెట్టాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి లేఖ వ్రాసి, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి నాయకులు సాయి, బండారి చింతల కానుకరాజు, రంగు ప్రవీణ్, తాండ్ర దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## జనని సీడ్స్ వారి పత్తిపంట క్షేత్ర ప్రదర్శన

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,కంచనపల్లి గ్రామంలో గురువారం రోజున జనని సీడ్స్ వారి సర్కార్ బిజి 2,జైకిసాన్ బిజి 2 పత్తి పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంచనపల్లి గ్రామానికి చెందిన కొనగంటి చంద్రయ్యవ్యవసాయ క్షేత్రంలో రెండు ఎకరాల్లో 1 ఎకరం సర్కార్ బిజి 2, మరో ఎకరం లో జైకిసాన్ బిజి 2 పత్తి పంట వేయగా జనని సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ పి. శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ.... సర్కార్ బిజి2,జైకిసాన్ బిజి2 పత్తి వెరైటీలు అన్ని రకాల తెగుళ్ల తట్టుకుంటూ మంచి దిగుబడిని ఇస్తుందని ఒక్క మొక్కకు 75 నుంచి 80 కాయలు వచ్చాయని, ఎకరానికి 15 నుంచి 18 క్వింటాల్ల వరకు దిగుబడి వస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు కొనగంటి చంద్రయ్య మాట్లాడుతూ.... తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి కోసం సర్కార్ బిజి2%ు%జైకిసాన్ బిజి2 వెరైటీలు చాలా మంచివి అని, మొక్క కింది కొమ్మ నుండి పై కొమ్మ వరకు ఒకే మాదిరి కాయలతో మంచి కాపు వచ్చి, రసం పీల్చు పురుగుల నుండి, గులాబీ రంగు పురుగులను తట్టుకుంటూ మంచి దిగుబడి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పత్తి పంట క్షేత్ర ప్రదర్శనకు సమీప గ్రామాల నుంచి



సుమారు 600 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఫర్టిలైజర్స్ డీలర్స్ జెకెఎస్ అగ్రిమాల్ ఐలయ్య, లక్ష్మి ఫెర్టిలైజర్స్ శ్రావణ్, వరుణ్ ఆగ్రో సర్వీసెస్ మనోహర్ మరియు శేఖర్ జనని సీడ్స్ రీజినల్ మేనేజర్ వి. శంకర్, కంపెనీ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### ఎల్కతుర్తిలో

## ఇసుక మాఫియా హల్ చల్

**ఎల్కతుర్తి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మండలంలో పెంచికలపేట గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించిన సమయంలో ఉదయం ఐదున్నర గంటలకు పోలీసుల తారసపడ్డ నాలుగు ఇసుక ట్రాక్టర్లు. ఇసుక ట్రాక్టర్లను ఆపి ఇసుక పర్మిట్



కాయితాలు చూపించు మనగా ఏ ఒక్క పత్రాలు లేనందున ఎల్కతుర్తి పోలీస్ ఆధ్వర్యంలో నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ ట్రాక్టర్లు వీణవంక మండలం జంగాలపల్లి గ్రామానికి చెందినవని నిర్ధారించారు. ఇట్టి ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ యజమానులను అదుపులోకి తీసుకొని విచారణ నిమిత్తం కేసు బుక్ చేయడం జరిగినది. ఎస్.ఐ. పరమేష్, ఏ.ఎస్.ఐ. నరసింహారెడ్డి, కృష్ణ ప్రసాద్, వెంకన్న, ఐక్కయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### కూరపాటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో

## రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీ

**హుజూరాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గురువారం హుజూరాబాద్ కూరపాటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీ ని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్ తో అనుసంధానమై వారి సహకారంతో విద్యార్థిని



విద్యార్థులతో కలిసి హాస్పిటల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారి ర్యాలీనీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కూరపాటి రాధిక %ు% డా. కూరపాటి రమేష్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ పై ప్రజలందరిలో అవగాహన పెరగాలని మరియు రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు చికిత్స విధానాల గురించి వివరించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీనీ నిర్వహించడానికి సహకరించిన పాఠశాల యాజమాన్యాన్ని కూరపాటి హాస్పిటల్ వారు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మధు, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు కళ, తిరుపతి, పాషా, పరబ్రహ్మం, విద్యార్థిని విద్యార్థులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యథా రాజా! తథా ప్రజా!

### రోడు మరమత్తులు చేయకుండా మట్టితో గుంతలు నింపారు

**సైదాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల ఎలభోతారం గ్రామంలో కట్ట ఆనుకొని గొడిషల వెళ్లే ఆర్టీసీ బస్సు వెళ్లే రహదారి, ప్రతి ఏడూ వర్షాలకు సమస్యగా మారుతుంది అని తెలిసిన, స్థానికులకు ప్రయాణికులకు రాకపోకలు ఇబ్బందిగా మారుతాయని తెలిసి కూడా పట్టించుకోని యాజమాన్యం, ఇలాంటి ధోరణిని ప్రయాణికులు, వాహనా దారులు ఖండిస్తున్నారు. పలుమార్లు రోడ్డు నిర్మాణ



మరమ్మత్తులు చేసినా కూడా మళ్లీ తిరిగి అదే విధంగా రోడ్డు స్థితిగతులు ఎప్పటిలాగే మారాయి. మార్పును కోరుకోవడం అలవాటైన ప్రయాణికులకు రోడ్డు ఎప్పుడు మార్పు వస్తుందని ఎదురు చూడటం తప్ప వేరే గత్యంతరం లేదు అని నిరాశ పడుతున్నారు.

## రోడ్డు పైనే వాహనాలు జనాలకు తిప్పలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ భోలక్ పూర్ పాత లారీ ధర్మకాంట పక్కలైన్ దారిలో రోడ్డుపైనే వాహనాలను నిలిపిఉంచడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ రోడ్డు నుంచి మేకలమండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే దారిలో ఉన్న దుకాణాల దారులు



రోడ్డుకు రెండు వైపుల వాహనాలను నిలిపి, లోడింగ్, అన్ లోడింగ్ పనులు చేస్తుండటంతో ఈ దారి వెంట వెళ్ళే వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. లోడింగ్, అన్ లోడింగ్ సమయంలో తమపై ఏదేని వస్తువులు పడతాయోమోనని భయప్రాంతలవుతున్నారు. దీనివలన రోడ్డు ఇరుకుగా మారుతుందని జనాలు వాపోతున్నారు. రోడ్డుకు రెండు వైపులా కాకుండా ఒక వైపు వాహనాలను నిలిపి వారి పనులను చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఈవిషయమై దుకాణాల దారులకు తగిన సూచనలతో కూడిన ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉదారతను చాటుకున్న అంబాల ప్రభాకర్

**జమ్మికుంట అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు చెందిన మాజీ వార్డు సభ్యులు ఎలగందుల శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబాన్ని దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల



ప్రభాకర్ (ప్రభు) గురువారం రోజున మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి, పిల్లల ఉన్నత విద్య కోసం తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ గన్నీస్ వ్యాపారి మద్ది రవి సహకారంతో క్వింటాల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మారపల్లి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, సిరికొండ రాజేష్, అంబాల పల్లె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ ప్రేమికుడు, ఘనవైద్యుడు

## డా. చొల్లేటి రామ శర్మ మృతి

**పొన్నాల నివాళులు**

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** 20 అక్టోబర్ గడిచిన ఆరు దశాబ్దాలుగా జనగామతో విడదీయరాని సంబంధం కలిగిన మహోన్నత వ్యక్తులలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు వేద పండితులు వైద్యరత్న డాక్టర్ చొల్లేటి రామశర్మ రాత్రి మృతి సమాజానికి తీరని లోటని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. వీరి స్వస్థలం ఖిలాషాపురం హన్మకొండలో గురువారం





జరిగిన అంత్యక్రియలు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజ గమనాన్ని నిశితంగా పరిశీలిస్తూ యువతకు మార్గదర్శనం చేస్తూ విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ అను నిత్యం సమాజ శ్రేయస్సు కోసం తపించే వాడని, ఖిలాషాపురంలో ఆనాడు శర్మ స్థాపించిన జైహింద్ గ్రంథాలయం తన జీవితాన్ని మలుపు తిప్పిందని అన్నారు. ఖిలాషాపురంలో ప్రస్తుత హైస్కూల్ కోసం స్వంత స్థలాన్ని ఇచ్చి అహోరాత్రులు శ్రమించి తరగతులను ఉన్నతీకరించేందుకు కృషి చేశారని వారిచ్చిన స్ఫూర్తితోనే నిరంతర సామాజిక చింతన దృక్పథం తమ తరానికి అలవడిందని, ఆయుర్వేద వైద్యరంగంలోనే కాకుండా తెలుగు సంస్కృత భాషల్లో అపారమైన అభినివేశం కలిగిన విద్యావేత్తగా, అనర్గళ ప్రసంగంతో ప్రభావితం చేయగల వక్తగా రెండు తెలుగు రాష్ట్రాల్లోను పేరొందిన జ్ఞానిగా నిరాడంబరంగా జీవించిన మార్గదర్శి అస్తమయం, దుఃఖదాయకం అని తెలంగాణ రచయితల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు పానుగంటి రామమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు ఖిలాషాపురం సర్పంచి ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసి అల్లిబిల్లి కృష్ణ, వజ్రయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**గొల్లపల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** బీహార్ రాష్ట్రానికి చెందిన సునీల్ రామ్ గత 15 రోజుల క్రితం చిల్వకోడూరు గ్రామానికి వచ్చి చిల్వకోడూరు చౌరస్తా



వద్ద ఉన్న పంచర్ షాప్ లో పని చేసుకుంటున్నాడు. నిన్న తేదీ 19-10-2022 న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో అతనికి ఉన్న కుటుంబ కలహాల విషయంలో మరియు బార్య పిల్లలను వదిలేసి వచ్చిన విషయం లో ఒంటరిగా బాధపడుతూ, జీవితం పై విరక్తి చెంది అతను పనిచేస్తున్న టైర్ పంచర్ షాప్ లో ఉరివేసుకొని మరణించగా అతని బంధువులు రాజేంద్ర రాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.


# నిధుల దుర్వినియోగం నిజమే..!

- **బుగ్గారం జిపి లో రూ. 1.77 లక్షలు రికవరీ చేసిన జిల్లా కలెక్టర్**
- **ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన అధికారిక లేఖ**
- **సస్పెండ్ చేయకపోవడం శోషణీయం: చుక్క గంగారెడ్డి**

**బుగ్గారం/జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం నిజమేనని తేలింది. రూ. 1,77,761 లు గత విచారణలోనే రికవరీ చేసినట్లు ఆలస్యంగా అధికారిక లేఖ ఒకటి వెలుగులోకి వచ్చింది. కానీ గ్రామస్తులు మాత్రం కోటికి పైననే నిధులు దుర్వినియోగం జరిగాయని ఆరోపిస్తున్నారు. నిధులు దుర్వినియోగం అయ్యాయని తేటతెల్లం చేసి రికవరీ చేసిన కలెక్టర్ సర్పంచ్, ఉప సర్పంచ్ లను సస్పెండ్ చేయకపోవడం శోషణీయం అని బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి అన్నారు. 2022



సెప్టెంబర్ 21న హైదరాబాద్ లోని లోకాయుక్తలో ఉన్నతాధికారులపై చుక్క గంగారెడ్డి పిర్యాదు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ మరుసటి రోజే హుటాహుటిన కలెక్టర్ కార్యాలయం నుండి 2022 సెప్టెంబర్ 22న లేఖ నం. ఎ3/1501/2020 విడుదల చేసినట్లు తెలిసింది. ఆలేఖ ప్రకారం బుగ్గారం సర్పంచ్ నుండి మూడు పద్దుల ద్వారా మొత్తం సొమ్ము రూ. 1,77,761 -00 లు గత విచారణలోనే రికవరీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై గత విచారణలో రూ.10,48,490 లకు షోకాజ్ నోటీసులు/ మెమోలు జారీ చేసి వారిచే సమర్పించిన సంజాయిషీలు పరిశీలించి మరొకమారు తప్పిదాలు చేయకుండా కలెక్టర్ (పం.వి.) జగిత్యాల నుండి లేఖ తేది: 22-07-2021 ద్వారానే మందలించడం జరిగిందని ఆలేఖలో అధికారులు సూచించారు. 2022 మే నెల 4 బుధవారం కొందరు నాయకులు నిబంధనలకు విరుద్ధంగా, చట్టవ్యతిరేకంగా ఎదుటి వారిని రెచ్చగొట్టే ప్రసంఘాలు చేస్తూ, హక్కుల సంఘాలను, ప్రజా సంఘాలను కించపరుస్తూ, తప్పుడు, అసత్యపు ఆరోపణలతో సమావేశం నిర్వహించిన దానిపై సర్పంచ్ ని అధికారులు వివరణ కోరగా తనకు ఎలాంటి సబందం లేదని, ఇట్టి సమావేశానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, సర్పంచ్ నుండి గానీ, పంచాయతీ కార్యదర్శి నుండి గానీ ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా సమావేశం నిర్వహించారని, భవిష్యత్ లో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామని వాంగ్మూలం సమర్పించారని ఆ లేఖలో అధికారులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సర్పంచ్ మూల సుమలత, ఉప సర్పంచ్ చుక్క శ్రీనివాస్ లతో పాటు పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించడం జరిగిందని ఆలేఖలో కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులు వెంటది వెంట విధిగా పర్యవేక్షించుటకు మండల పంచాయతీ అధికారిని ఆదేశించినట్లు కలెక్టర్ (పం. వి.) జగిత్యాల తరుపున జారీ చేయబడిన ఆలేఖలో సూచించారు. ఈ సందర్భంగా పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
కలెక్టర్ (పంచాయతీ విభాగము) జగిత్యాల గారి కార్యాలయము
లేఖ సం. A3/1501/2020-పం.
తేది.22.09.2022

గురువారం విలేఖరులతో మాట్లాడారు. ఉన్నతాధికారులు నిధుల రికవరీని ఆలస్యంగా ప్రకటించడంలో అంతర్యం ఏమిటో...? దాగి ఉందన్నారు. గత 2022 జూన్ 28న డిఎల్పీవో కనకదుర్గ 15 ఫిర్యాదులపై బుగ్గారం లో జరిపిన రెండో విడత విచారణలో తేలిన దుర్వినియోగం గూర్చి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. దానికి సంబంధించిన విచారణ నివేదిక కూడా తనకు అందజేయలేదని, ఆ విచారణ సంగతేమిటని ఆయన ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ప్రజాక్షేత్రంలో బయటపడ్డ నిధుల దుర్వినియోగం గురించి కూడా ఉన్నతాధికారులు ఊసే ఎత్తడం లేదన్నారు. స్థానిక అధికారులతో పాటు ఉన్నతాధికారులు కూడా అవినీతి మయంలో కూరుకుపోయి నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చుతున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయంగా బడా నేతల ప్రమేయం కూడా ఇందులో దాగి ఉందన్నారు. బుగ్గారం గ్రామపంచాయతీలో ఒక కోటి నుండి ఒక కోటి యాభై లక్షల వరకు నిధులు దుర్వినియోగం జరిగాయని ఆరోపించారు. త్వరలో పూర్తి వివరాలను, ఉన్నతాధికారుల బాగోతాలను బయట పెడుతామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారులపై, దీని వెనుక ఉన్న బడా నేతలపై, ప్రజాప్రతినిధులపై పిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డి పలు అనుమానాలను సైతం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ నక్క చంద్రమౌళి, విడిసి వ్యవస్థాపక సభ్యులు పెద్దనవేని రాగన్న, సుంకం ప్రశాంత్ తదితరులున్నారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని వేగవంతంగా చేపట్టాలి

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** పాలకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికై చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పాలకుర్తి దేవాలయంలో కళ్యాణ మండపం స్టేజి పనులను విస్తరింప చేయా లన్నారు. అదేవిధంగా స్మృతి వనం పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు త్వరితగతిన అప్పగించాలన్నారు. దేవాలయ ప్రాంగణంలో స్నానాల గదులతో పాటు మరుగుదొడ్లు నిర్మించాలని అదేవిధంగా మెట్లు ఎక్కే భక్తులకు మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు భక్తులు ఇబ్బందులు ఏర్పడకుండా మరుగుదొడ్ల ను నిర్మించాలన్నారు. వల్మిడి పర్యాటక ప్రాంత అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు అందుకు సంబంధించిన విద్యుద్దీకరణ పనులను వెంటనే చేపట్టాలని ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం చుట్టూ డ్రైనేజీ నిర్మించాలని వర్షపు నీరు నిలువ ఉండకుండా చెరువు కు తరలించేలా పనులు చేపట్టాలన్నారు. మరుగుదొడ్లకు తప్పని సరిగా సోకు పిట్లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం పరిసరాలలో సెంట్రల్ లైటింగ్ చేపట్టాలని చెత్తా చెదారం తొలగిస్తూ అందమైన పూల మొక్కలను నాటింపచేయాలన్నారు. దేవాలయం గుట్ట క్రింది భాగంలో స్నానాల గదులతో పాటు కమ్యూనిటీ మరుగుదొడ్లు



నిర్మింప చేయాలన్నారు. చెరువు దేవాలయంకు మధ్య కళ్యాణకట్ట ఏర్పాటు చేస్తున్నందున ఆయా పరిసరాలలో భక్తుల సౌకర్యాల కొరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు కాటేజీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ డిఆర్డిఏ పీడీ రామ్ రెడ్డి, ఆర్డీఓ మధుమోహన్ పర్యాటకశాఖ అధికారి గోపాలరావు, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ మల్లికార్జున్ పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రోడ్లు భవనాల శాఖ ఈఈ హుస్సేన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఉచ్చులో ప్రజలు

- **ఇంటి మీద పడి వేధింపులు**
- **ఆస్తులు జప్తు చేస్తామని నోటీసులు**
- **దిక్కుతోచని స్థితిలో బాధితులు**

సైదాపూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు): ఒకప్పుడు మైక్రో ఫైనాన్స్ ఉచ్చు లో పడ్డ ప్రజలు ఇప్పుడు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఉచ్చులో పడి వేధింపులు తట్టుకోలేక ఆందోళన చెందుతున్నారు. సమాజంలో పరువు గల వ్యక్తులపై బహిరంగంగా అసభ్య పదజాలంతో ఫైనాన్స్ ఉద్యోగులు వేధిస్తూ ఉండడంతో ఆత్మహత్యలె శరణ్యమని బాధితులు వాపోతున్నారు. గతంలో మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పడి ఎంతో మంది అమాయకులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.మళ్లీ ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వల్ల ఆ సంఘటనలు పునరావృతమయ్యే అవకాశాలు ఉన్నాయని బాధితులు పేర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే ...జిల్లాలోని జమ్మికుంట పట్టణంలో వెలసిన 5 స్టార్ అనే ఫైనాన్స్ కంపెనీ మండలంలోని అమ్మనగుర్తి గ్రామానికి చెందిన మాడుగుల రమేష్ అనే వ్యవసాయ కూలికి తన ఇంటిపై 3 లక్షల అప్పు ఇచ్చారు. ప్రతినెల కిస్తీలు క్రమం తప్పకుండా కట్టి ఇప్పటివరకు 3 లక్షల 50 వేల వరకు బాధితుడు చెల్లించాడు. అయినప్పటికీ వడ్డీల మీద వడ్డీలు వేస్తూ అప్పు చెల్లించాలని ఫైనాన్స్ కంపెని ఉద్యోగులు వేధిస్తున్నారని బాధితుడు వాపోయాడు. ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకే రమేష్ ఇంటికి వచ్చి పదుల సంఖ్యలో ఉద్యోగులు బహిరంగంగా బూతులు తిడుతూ వేధిస్తున్నారు. ఇంటి ముందు ఫైనాన్స్ ఉద్యోగులు పరువు తీస్తుండడంతో రమేష్ కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తనకు అప్పు చెల్లించేందుకు కొంత గడువు ఇవ్వాలని ఫైనాన్స్ ఉద్యోగులను వేడుకున్న వేధింపులు ఆగడం లేదని పాత్రికేయులతో బాధితుడు రోదిస్తూ తెలిపాడు. కంపెనీ ఉద్యోగులు వేధింపులు పరాకాష్టగా రమేష్ ఇంటికి మీ ఇంటిని జప్తు చేస్తామని నోటీసులు అంటించారు. దీంతో తనకు గ్రామంలో పరువు పోయిందని తనకు జీవితంలో ఇంకెవరు అప్పు ఇవ్వరని తన జీవితం ముందుకు సాగడం కష్టమని తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని బాధితులు రమేష్, ఎర్ర రామస్వామి, చళ్లూరి రాహుల్ లు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ




విషయమై ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఉద్యోగులను వివరణ కోరగా మాట్లాడేందుకు నిరాకరించారు.

**పరువు తీస్తున్నారు. మాడుగుల రమేష్:**



నాకు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ గురించి ఏమీ తెలియదు. నాకు తెలిసిన వ్యక్తి చెప్పగా జమ్మికుంట ఫైవ్ స్టార్ ఫైనాన్స్ లో మూడు లక్షల అప్పు తీసుకున్నాను. ఇప్పటి వరకు నెలకు 8,674 రూపాయలు కిస్తీగా 41 నెలలు చెల్లించాను. మొత్తం మూడు లక్షల 50 వేలకు పైగా అప్పు కట్టాను. అయినప్పటికీ వడ్డీ మీద వడ్డీ వేసి ఇంకా అప్పు కట్టాలని వేధిస్తున్నారు. వీరి వేధింపుల నుండి తనను కాపాడాలని లేని యెడల తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని అన్నాడు.

### విద్యుత్ వినియోగదారుల

## సమస్య పరిష్కార వేదిక

**జమ్మికుంట అక్టోబర్ 20 (ప్రజామంటలు):** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వీణవంక సెక్షన్ కార్యాలయం పరిధిలో తేది




21-10-2022 శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు టీ ఎస్ ఎన్ పి డి సీ ఎల్ చైర్ పర్సన్ సత్యనారాయణ గౌడ్ గురువారం విలేకరుల సమావేశం లో ప్రజలకు తెలిపాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇల్లందకుంట, వీణవంక, జమ్మికుంట పరిసర గ్రామాల ప్రజలు తమకు విద్యుత్ పరంగా ఎటువంటి సమస్యలు వున్నా లోకల్ కోర్ట్ లో పిర్యాదు చేయవచ్చని, ఇట్టి సమస్యలకు పరిస్కార మార్గం చూపుతామని, చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్యాలయ అధికారులు తిరుమల రావ్, చరణ్ దాస్, నరేందర్ పాల్గొన్నారు.

## ఎం.ఎస్.పి. ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నికలు

**పెగడపల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నికలు నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కన్వీనర్ దూమల గంగారాం మాదిగ. పెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్



మండల ఇంచార్జ్ నలువాల వినోద్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరై మండల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జ్ గా దీకొండ శంకర్, ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ గా బాలే శేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల సురేష్ ఎంఎస్ఎఫ్ మండల ఇంచార్జ్ గా వడ్లూరి మధు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం అంజయ్య, ప్రచార కార్యదర్శి బోనగిరి కిషన్, మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు మోదుంపెల్లి అంజిబాబు, యువసేన ఇంచార్జ్ ధావుల దేవ, గాజుల దేవయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

### మెట్ పల్లి మెడికల్

## అసోసియేషన్ వారి సన్మానం

**మెట్ పల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు)**: మెట్ పల్లి మెడికల్ అసోసియేషన్ వారి సన్మానం డా. వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా మెట్ పల్లి మెడికల్ అసోసియేషన్



తరపున సన్మానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజంగి సుదర్శన్, అసోసియేషన్ కార్యదర్శి బండారి విజయ్ కృష్ణ , అసోసియేషన్ కోశాధికారి చిలివేరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సాగర్ సామర్ల గోవర్ధన్, దోంతుల లక్ష్మణ్, గాజంగి రామకృష్ణ, జోగ రఘురాం మామిడి శ్రీనివాస్, మురికి దయాకర్, దొంతుల శ్రీనివాస్,నాగరాజ్, వేణుగోపాల్, సతీష్, హరికృష్ణ, అంబరీష్, చిరంజీవి, కెమిస్ట్ సోదరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండల రేగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సదానంద చారి తల్లి మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలలో పాల్గొన్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు. వారి వెంట రేగుంట ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందే మారుతి.

## టైఫాయిడ్ వ్యాధి అరికట్టుటకు వాక్సినేషన్ అనివార్యం

**కన్నా పరశురాములు**

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** చిన్న పిల్లలు టైఫాయిడ్ వ్యాధి బారినపడకుండా వాక్సినేషన్ చేయించాలని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. గురువారం స్థానిక ఏకశిల పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు టైఫాయిడ్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన




ప్రారంభించారు. లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సురక్ష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏకశిల విద్యా సంస్థల కార్యదర్శి చిర్ర ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్ గవర్నర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వాక్సినేషన్ విషయంలో సురక్ష వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలకు ఇచ్చే ఆహారం, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో పెద్దలు కూడా టైఫాయిడ్ వాక్సినేషన్ విషయంలో అశ్రద్ధ చేయకుండా ప్రతి ఒక్కరూ వాక్సినేషన్ చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బచ్చు రమేశ్, కార్యదర్శి గట్టు రాధాకృష్ణ, సురక్ష వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు రాగి కర్నాకర్, డా. కార్తిక్, అమర్, రాజు, అరుణ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి జన్మదిన పునస్కరించుకొని వర్ధన్ అనాథ ఆశ్రమంలో అన్నదానం. పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు సిరికొండ విద్యాసాగర్ రెడ్డి, గాడిపల్లి ప్రేమ లతారెడ్డి, బుడుగుల రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సౌడ రమేష్, కర్ర శ్రీనివాసరెడ్డి, పవన్ శర్మ నవీన్ రెడ్డి ఉపేందర్ శ్రీకాంత్.

## బీర్పూర్ నరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**బీర్పూర్ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం భీరుపూర్ గ్రామము మండలం జగిత్యాల జిల్లా గల హుండీలు తేది



20-10-2022 గురువారం రోజున విప్పిలెక్కించగా మొత్తము ఆదాయము రూపాయలు 3,52,056/- రాబడినది. మరియు మిశ్రమ బంగారం 10 గ్రాములు మిశ్రమ వెండి 905 గ్రాములు రాబడినది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు ఆర్. రవికిషన్, భీరుపూర్ గ్రామ సర్పంచ్ శిల్ప రమేష్, సహకార సంఘం అధ్యక్షులు ముప్పాల రాంఛంధర్ రావు, ఎం.పి.పి. మసర్తి రమేష్, రెనవేషన్ కమిటి మాజి అధ్యక్షుడు ఎన్. సుమన్, మాజి చైర్మన్ భైరవేణి ఆంజనేయులు, రెనవేషన్ కమిటి మాజి సభ్యులు కాసం మల్లేషం, ధనుంజయ్, సుధాకర్, గుమ్మడి రమేష్ ,గ్రామ ఉపసర్పంచ్ హరీష్, బ్యాంకు సొసైటి మెంబర్ వి. క్రిష్ణారావ్, భీరుపూర్ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది ముత్తయ్య , భీరుపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి సంతోష్ కుమార్, సేవా సిబ్బంది భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**గొల్లపల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులతో వెట్టిచాకి చేసుకోవడానికి అనుగుణంగా ఉన్న మల్టీ పర్పస్ వర్క్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్



అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పులి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గొల్లేపల్లి మండల కేంద్రంలో ఈనెల 23న కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మూడవ జిల్లా మహాసభల గోడపత్రికలను సిఐటి గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... జిల్లా మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు పంచాయతీ కార్మికులకు పొట్టలు కొట్టే జీవో నెంబర్ 51ని రాష్ట్ర ప్రభుత్వం 2014 సంవత్సరం జారీ చేసిందని దీనివల్ల కనీస వేతనం అందరికీ అందడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గారి అశోక్ తడగొండ సురేష్, చెయిలమ్మ, డి. రాజయ్య, సాతాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఖాతాదారులకు అధునాతన సేవల అందుబాటులో

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**గొల్లపల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** మారుతున్న ఆధునిక అవసరాల అనుగుణంగా ఖాతాదాలకు అధునాతన సేవలను కేడీసీసీ బ్యాంకుల్లోనూ అందుబాటులో ఉంచుతున్నట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ జిఎం ఉషశ్రీ పేర్కొన్నారు గురువారం గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామపంచాయతీ ఆవరణలో ఖాతాదాలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించగా జిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా కేడీసీసీ బ్యాంకు ఎప్పటికప్పుడు అధునాతన సేవలను ఖాతాదారులకు బ్యాంకు డిపాజిట్ లెసన్ సేవలను అందుబాటులో ఉస్తామని వీటిని కాతదారులు చదివిన చేసుకోవాలని సూచించారు ఇకనుంచి కేడీసీసీ బ్యాంకు ఖాతాదారులకు ఖాతాదారులు గూగుల్ పే ఫోన్ పే ద్వారా తమ ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చు అన్నారు. ఫిక్స్ డిపాజిట్లు పై ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ సీనియర్ సిటిజన్ కు ఏడు శాతం వడ్డీని ఇస్తున్నట్లు జిఎం తెలిపారు. డిపాజిట్ దారులు 5 లక్షల బీమా సౌకర్యంతో పాటు బ్యాంకులో ఖాతాదారులకు అందరికీ నాలుగు లక్షల నాలుగు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వీడితోపాటు రైతులకు పంట సల్ప దీర్ఘకాలిక రుణాన్ని వ్యాపారసులను వ్యాపారస్తులను బిజినెస్ రుణాలు విద్యార్థులకు విద్య రుణాలు అందిస్తామని బ్యాంకు అందిస్తున్న పలు రకాల సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బల్లోపితం కావాలని ఈ సందర్భంగా జిఎం కోరారు. ఈ




సదస్సులో సర్పంచ్ నేరెల్ల గంగారెడ్డి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గంగాధర్ వార్డు సభ్యులు ఎల్లేటి వాసిరెడ్డి, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, గొల్లపల్లి, చందోలి, సింగిల్ విండో సీఈవోలు రామ సుధాకర్ రావు, ఆఫీజు రైతులు బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## వెంగళాపూర్ అంబేద్కర్ విగ్రహానికి అందరూ సహకరించాలి

- ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ లో కొత్తగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకై అన్ని వర్గాలు సహకరించాలని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేటభాస్కర్ కోరారు. గురువారం టిపిఎస్ జేఏసీ, టిఎవైఎస్ జగిత్యాల జిల్లా కార్యాలయంలో జరిగిన



సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ వద్దకు జగిత్యాల టిఎవైఎస్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కొడిపెల్లి సురేష్, నక్క శేఖర్ ఆధ్వర్యంలో వచ్చిన వెంగళాపూర్ మాల, మాదిగ యువజన సంఘం నాయకులు తమ గ్రామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేస్తుండగా కొందరు ఉన్నత వర్గాల వ్యక్తులు అడ్డగిస్తున్నట్లు తమ వేదన తెలిపారని అలాంటి వ్యక్తులు స్వభావం మార్చుకోకపోతే తిరుగుబాటు తప్పదని పేట భాస్కర్ హెచ్చరించారు. ఈ అంశంపై గ్రామంలో అన్ని వర్గాలను కుర్చోబెట్టి సమాంతర సమన్వయం చేయనున్నట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోనే వెంగళాపూర్ అంబేద్కర్ నూతన విగ్రహ కమిటీని ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టిఎవైఎస్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, బోనగిరి మల్లారెడ్డి, నాయకులు చిర్ర చందు, పుప్పల మైపాల్, షెర్ల గంగయ్య, గాదెం కొండయ్య, రెగుంట పెద్దయ్య, ఎనుగంటి తిరుపతి, సుంకె రాయనర్సు, బెక్కెం నర్సయ్య, బొంకంటి నరేష్, వంశీ, మురళి, గంగాబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

- దళిత బిడ్డ జాతీయ అధ్యక్ష భాధ్యతలు చేపట్టడం గర్వకారణం
- బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన నాయకులు

**చిగురుమామిడి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... దళిత జాతి బిడ్డ అయిన మల్లికార్జున్ ఖర్గేను కాంగ్రెస్ డెలిగేట్లు ఓటు వేసి ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. జాతీయ అధ్యక్ష పదవి భాధ్యతతో కూడుకున్నదని ఈ పదవిలో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబొద్దీన్ పట్టణశాఖ అధ్యక్షులు పూల లచ్చి రెడ్డి లంబాడి పల్లె అధ్యక్షులు కాటం రత్నాకర్ రెడ్డి సుందరగిరి గ్రామశాఖ అధ్యక్షులు ఎనగందుల లక్మన్ పీచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పీచు మల్లారెడ్డి మండల సీనియర్ నాయకులు ముస్కుల ప్రభాకర్ రెడ్డి మురహరి రెడ్డి బండ సంపతి గందే రాజయ్య అనురెడ్డి తిరుపతి రెడ్డి మహిపాల్ రెడ్డి సాగర్ నరేందర్ సింగ్ పొన్నం సంపతి పొన్నం సది జిల్లెల భగవాన్ ప్రసాద్, తిరుపతి రెడ్డి, వడియాల సంతోష్ రెడ్డి, కక్కెర్ల సంపతి కుమార్, యూత్ కాంగ్రెస్





నాయకులు రెడ్డి యాదగిరి, బోయిని వేణు, గట్టు ప్రశాంత్, జిల్లెల్ల రమేష్, సంధి రాజిరెడ్డి మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ దారులకు ముంచుకొస్తున్న ముంపు

- జీవో 17 పింఛన్ దారుల మెడకు ఉరితాడు

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్ దారుల మెడకు ఉరితాడు బిగుస్తుందని, పింఛన్లు పొందుతున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఇతర అన్ని రకాల పింఛన్ల రద్దు కోసం జీవో 17ను తీసుకొచ్చిందని, ఈ జీవో అమలుతో రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల పింఛన్లు తొలగించడం జరిగిందని, తక్షణమే విడుదల చేసిన జీవో నెంబర్ 17ను రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పిఆర్డి) జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సూపరింటెండెంట్ సురేష్ కి వికలాంగులు ఎదురుకొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ పాల్గొని మాట్లాడుతూ జీ.వో నెంబర్ 23కు అమెండ్మెంట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2014లో జీ.వో నెంబర్ 17ను విడుదల చేసింది. ఈ జీవో పింఛన్ దారుల మెడకు ఉరితాడవుతుందని తెలిపారు. జీ.వో నెంబర్ 17లో అనేక ప్రమాదకరమైన షరతుల్ని ప్రభుత్వం పేర్కొంది, ఈ షరతుల ద్వారా రాష్ట్రంలో 12 లక్షల ఆసరా



పింఛన్లను తొలగించి ఆసరా లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఉప్పరి వేణు, కామరాతి వినయ్, చిందాల వెంకటేష్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడికి ఘన నివాళులు

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ మండలం చౌడరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాసారపు బిక్షపతి (35) అనారోగ్యంతో మృతి. కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పక్షాన జెండా కప్పి



ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళలర్పించిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీ సలెంద్రి శ్రీనివాస్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ర సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి దూడల సిద్దయ్య, బైరగోనీ చంద్రం,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ కసార్ల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిగే ధర్మయ్య, మునిగే యాదగిరి, సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్, దూడల పర్శా రాములు, సాంబరాజు ఆనందం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కళ్యాణం ప్రవీణ్, దామేర మల్లేశం, యాసరపు కృష్ణ, యాసారపు యుగెందర్, యాసారపు లింగయ్య, యాసారపు మనోహర్, మునిగే కళ్యాణ్, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పర్శ రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆమడ దూరంలో

## గాంధీ నగర్ కాలిని

**జనగామ అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని 9 వార్డులో గల జనగామ, హుస్నాబాద్ వెళ్లే రహదారిలో ఉన్నటువంటి అపార్ట్మెంట్ నుండి చిటకోడూరు వెళ్లే దారి కొద్దిపాటి వర్షంకే గుంతలమయం అయి వాహనాలు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది.ఈ దారి గాంధీ నగర్ లో గల అపార్ట్ మెంట్స్ బీడీ కాలిని,ఎస్సి కాలినిలకు వెళ్లే ప్రధాన మార్గం.అదేవిధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతుల కొరకు వెళ్లే దారి కావడంతో వివిధ బారి వాహనాలు ఈ దారి గుండా వెళ్ళడం నిత్యం జరుగుతుంది. ఈ ప్రధాన రహదారి మట్టి దారి



కావడం వలన వస్తున్న వర్షం కారణంగా వాహనాలు వెళ్లలేని పరిస్థితి కనబడుతోంది.అదేవిధంగా స్థానికంగా నివసిస్తున్న ఇక్కడి కాలనీ వాసులు సైతం ఈ దారి వలన తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారి కొరకు గతంలో ఆయా అధికారులకు విజ్ఞప్తి చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. ప్రతిసారి వర్షం రావడంతో నిత్యం దారి జలమయం అవుతుంది అని అదేవిధంగా దారిలో ఉన్న నీరు వలన విష జ్వరాలు మరియు విష సర్పాలు వస్తున్నాయి అని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.

## దళితులను ఓటు బ్యాంకులుగా చూస్తున్న పార్టీలకు కాలం చెల్లింది

**గొల్లపల్లి అక్టోబర్ 20 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో గ్రామంలో భారతీయ జనతా పార్టీ దళిత బస్తి సంపర్క్ అభియాన్ లో భాగంగా జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు ఎల్గుర్తి లక్ష్మీనారాయణ తో కలిసి దళిత బస్తీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడారు. దళితులను ఓటు బ్యాంకులుగా చూస్తూ దళితులకు మూడెకరాల



భూమి ఇస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ దళిత బంధు పేరుతో దగా చేస్తుందన్నారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజా సంక్షేమం పేరిట ఓట్ల వలలు వేయడం ఎంతో కాలం సాగదు అన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం కుల, మత వర్గ భేదాలకు అతీతంగా సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువులు నాయకులు షెడ్యూలు కులాలకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను దళితులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా దళిత సంపర్క్ అభియాన్ కో కన్వీనర్, జాడి బాల్ రెడ్డి గొల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు కట్ట మహేష్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొరకంటి నరేష్, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్, రవీందర్రావు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల అంగట్లో అమ్మకానికి "బతుకమ్మ చీరలు"

**"కేవలం 30 రూపాయలే"**

**జగిత్యాల అక్టోబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మకు ఇచ్చే కానుకలైన చీరలు కేవలం 30 రూపాయలకే అమ్మకాలు జరుగుచున్నవి. అమ్మకందారును



కదిలిస్తే బతుకమ్మ చీరలు వివిధ డిజైన్లు కేవలం 30 రూపాయలకే అమ్ముతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యం లాగే బతుకమ్మ చీరలు కూడా పక్కదారి పడుతున్నాయని ప్రజలు గుసగుసలు పెట్టుకుంటున్నారు. ఈ చీరలు ఎక్కడ నుండి వచ్చాయి? ఎవరు అమ్మారు? అంగట్లో సరుకుల బతుకమ్మ చీరలు అమ్మడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ చీరల అమ్మకాలపై దృష్టి నిలపాలని ప్రజలు కోరుతున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com